గోపికమ్మ సందడి



ఖమ్మం నగరంలోని సెల్‌ఫోన్ షోరూం ప్రారంభోత్సవానికి వచ్చిన సినీ నటి 'ముకుంద' ఫేం పూజా హెగ్డే

వివరాలు 11 లో

ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం


ఆదివారం 20 ఆగస్టు 2017 | 16 పేజీలు

జలాశయాల్లో జలకళ

కొద్దిరోజుల విరామం తర్వాత భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు అన్నదాతకు ఊరట నిస్తున్నాయి. రెండు రోజులుగా పడుతున్న వానలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు జలాశయాలు జలకళను సంతరించుకొన్నాయి. అక్కడకక్కడ రాకపోకలకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ అవి తాత్కాలికమే.

ఉభయ జిల్లాల్లో జోరు వానలు

తాలిపేరు 11 గేట్లు ఎత్తివేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో..

మండలం	పడిన వర్షపాతం (ఎం.ఎం.లలో..)
పినపాక	43.6
చర్ల	84.4
దుమ్ముగూడెం	38.4
అశ్వాపురం	35.4
మణుగూరు	47.4
గుండాల	33.8
ఇల్లెందు	27.2
టేకులపల్లి	14.2
జూలురుపాడు	35.0
చంద్రుగొండ	33.4
కొత్తగూడెం	30.2
పాల్వంచ	29.2
బూర్గంపాడు	43.2
భద్రాచలం	47.4
ములకలపల్లి	56.8
దమ్మపేట	56.8
అశ్వారావుపేట	44.2
జిల్లా మొత్తం	700.6

ఈనాడు, ఖమ్మం

ఉభయ జిల్లాల్లో తాజాగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి. జలాశయాల్లో నీటి మట్టాలు పెరుగుతుండడంతో కొన్నిచోట్ల ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా జలాశయం, లంకాసాగర్ ప్రాజెక్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాలిపేరు, పెద్దవాగు, కిన్నెరసాని ప్రాజెక్టులున్నాయి. ప్రస్తుతం అవి నీటితో తొణికిసలాడుతున్నాయి. ఫలితంగా ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 26 రోజుల పాటు వర్షం లేనికారణంగా రైతులు కొంత కలవరపాటుకు గురయ్యారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఖమ్మం జిల్లాలో 1,43,633 హెక్టార్లలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,50,285 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. వీటిలో వరి, మొక్కజొన్న, పెసర, మిరప, పత్తి తదితర పంటల్ని రైతులు ప్రధానంగా సాగు చేసుకుంటున్నారు.

ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 14,018 హెక్టార్లలో వరి వేయగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 41,370 ఎకరాల్లో వేశారు. నీటి వసతి ఉన్న చోట వరి పంటకు ఇన్నాళ్లు ఢోకా లేకుండా ఉంది. కానీ వర్షవిరామం కారణంగా ఆరుతడి పంటలు వేసిన రైతులు ఆందోళన చెందారు. వర్షాలు వెనక్కి తగ్గడంతో పంట దిగుబడులు తగ్గుతాయని భావించారు. శుక్రవారం ఉదయం నుంచి వర్షం కురవడం, శనివారం కూడా (మిగతా 2లో)

7న ఖమ్మంలో జనసేన శిబిరం

నగరానికి రానున్న పవర్‌స్టార్



ఈనాడు, ఖమ్మం: పూర్వ ఖమ్మం(ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లా జనసేన శిబిరం సెప్టెంబరు 7న ఖమ్మం నిర్వహించనున్నారు. నగరంలోని బైపాస్ రోడ్డు పక్కన ఎంబీ గార్డెన్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజకీయాలలో చురుగ్గా పాల్గొనాలన్న అభిలాష ఉన్న మేధావులు, యువతీ యువకుల కోసం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పవర్‌స్టార్ చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో (మిగతా 2లో)

అనుత్తీర్ణతా.. బెంగపడకండి అంటూ..

పాస్ గ్యారంటీ పేరుతో విద్యార్థులకు కుచ్చుటోపీ

రూ.లక్షలతో ఉడాయించిన విద్యా సంస్థ యజమాని

ఖమ్మంలో ఓ విద్యా సంస్థ బాగోతం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పాస్ గ్యారంటీ పేరుతో ఓ వ్యక్తి విద్యార్థుల నుంచి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసి పరారయిన ఉదంతం ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. చివరికి బాధిత విద్యార్థులు తాము మోసపోయామని తెలుసుకొని ఖమ్మం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రుల తెలిపిన వివరాలిలా ఉన్నాయి..

ఖమ్మం నగరంలోని కవిరాజ్‌నగర్‌లో ఓ వ్యక్తి విజ్ఞాన భారతి అకాడమీని ఏర్పాటు చేశాడు. పదో తరగతి, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని పాస్ గ్యారంటీ పేరుతో వారికి వల వేశాడు. పరీక్షల్లో అనుత్తీర్ణత అయిన విద్యార్థులు అతని మాయమాటలు నమ్మి ఒక్కొక్కరు రూ.6 వేల నుంచి రూ.10వేల వరకు డబ్బు చెల్లించారు. ఉభయ జిల్లాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు మోసపోయారు. వీరి నుంచి రూ.లక్షలు వసూలు చేసి ఉడాయించాడు. ఇదే సంస్థలో పనిచేసిన స్థానికులు కొంత మంది కూడా మోసానికి గురైనట్లు తెలుస్తోంది.

మోసానికి తెర తీసింది ఇలా...

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను అంతర్జాలంలో చూడటానికి అనేక మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వెళ్లిన సమయంలో నెట్‌లో ఓ ప్రకటన ద్వారా వారికి ఆకర్షించాడు. పాస్ గ్యారంటీ అనే ప్రకటన చూసి అతని మాయలో పడ్డారు. ఖమ్మం నగరంలోపాటు మహబూబ్‌నగర్, దిల్‌షుక్‌నగర్, హబ్సిగుడలో పలు శాఖలు ఉన్నట్లు పేర్కొనటంతో వెంటనే నమ్మారు. బీఏలో అన్ని గ్రూపులతోపాటు బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీహెచ్‌ఎం, బీసీఏ, బీఎల్ఐసీ, బీఎస్‌డబ్ల్యూలలో రెగ్యులర్‌తోపాటు దూరవిద్య కోర్సులు కూడా అందిస్తున్నట్లు బోర్డు పెట్టాడు. పీజీ రెగ్యులర్, దూరవిద్య కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని, ఇంటర్‌తోపాటు నీట్, ఐఐటీ అడ్వాన్స్, మెయిన్స్, డిప్లొమా లాంటి అన్ని కోర్సులు తమ వద్ద ఉన్నాయని, ఫీజులు చెల్లిస్తే చాలు ఇక అన్నీ తానై చూసుకుంటానని చెప్పటంతో చాలామంది డబ్బులు చెల్లించారు. సత్తిరెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి అనే పేర్లతో ఆయన సంస్థ యజమానిగా చెప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఖమ్మంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నానని, మీ పిల్లలను ఇదే కళాశాలలో చేర్పిస్తానని కూడా పలువురికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. పలు పేర్లతో రాష్ట్ర వ్యాప్తంగా రకరకాల సంస్థలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. అకాడమీగానీ కళాశాలపైగానీ, చివరకు రశీదులపై ఉన్న చరవాణి నంబర్లను సంప్రదిస్తే వాటిలో ఒక్కటి కూడా పనిచేయక పోవటం గమనార్హం. విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజులకు రశీదులు కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకోటానికి శనివారం సాయంత్రం 'న్యూస్‌టుడే' వెళ్లగా సంస్థ కార్యాలయానికి తాళం వేసి ఉండటం కన్పించింది. ఈసందర్భంగా కొంత మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా అక్కడకు వచ్చి కార్యాలయం మూసి ఉండటంతో నిరాశగా వెనుతిరిగారు.



విద్యార్థులను మోసం చేసిన నెట్‌లోని ప్రకటన

యజమానిపై కేసు నమోదు

దీనికి సంబంధించి ఒకటో పట్టణ సీఐ రెహమాన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సంస్థ యజమాని సత్తిరెడ్డిపై ఛీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. పలువురు విద్యార్థుల తల్లిందండ్రుల వద్ద పాస్ చేయిస్తానని చెప్పి డబ్బు వసూలు చేసినట్లు తమకు పలువురు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు మహిళా ఉద్యోగులను నియమించుకొని ఆయన డబ్బు వసూలు చేసినట్లు తమకు ఫిర్యాదు అందినట్లు చెప్పారు.

మోసం చేశారు: గుడిమళ్ల మధు, నేలకొండపల్లి

నా కుమార్తెను పాస్ చేయిస్తానని చెప్పి రూ.10వేలు తీసుకున్నారు. ఎన్నిసార్లు అడిగినా పాస్ మెమో మాత్రం ఇవ్వడం లేదు. ఇలా చాలామంది దగ్గర ఫీజులు వసూలు చేసి మెమోలు ఇవ్వకపోవటంతో ఖమ్మం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో కొంత మంది ఫిర్యాదు చేశారు. మోసానికి పాల్పడిన సంస్థ అధిపతిపైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రూ.10వేలు చెల్లించా
పి.రాజశేఖర్‌రెడ్డి, కల్లూరు మండలం

మా అమ్మాయిని ఇంటర్మీడియట్ పాస్ చేస్తానని చెప్పి రూ.10వేలు తీసుకున్నారు. ఇంత వరకు కూడా పాస్ మెమో ఇవ్వలేదు. కొద్ది రోజుల నుంచి కళాశాలకు వస్తుంటే సమాధానం చెప్పే వారు లేరు. ఈరోజు వస్తే కళాశాల మూసి ఉంది. తమ లాగానే అనేక మంది కళాశాల వద్దకు వచ్చిపోతున్నారు. యాజమాన్యం మాత్రం అడ్రస్ లేదు.

కిన్నెరసాని ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తివేత

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: కిన్నెరసాని రిజర్వాయర్‌లో వరద నీరు భారీగా చేరడంతో కేటీపీఎస్ అధికారులు మూడు గేట్లు ఎత్తి 15 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. శనివారం అర్ధరాత్రి 2 గంటల నుంచి తెల్లవారు జామున 6.30 గంటల వరకు గేట్లు ఎత్తి వరద నీరు విడుదల చేశారు. గుండాల, ఇల్లెందు ప్రాంతాల్లో వర్షం భారీగా కురుస్తుండడంతో రిజర్వాయర్‌లోకి వరదనీరు భారీగా చేరుతుంది.

రాకపోకలు బంద్

కిన్నెరసాని వరదనీరు యానంబైలు చప్టాపై నుంచి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. యానంబైలు, సారేకల్లు, మొండికట్ట ప్రజలు పాల్వంచకు రెడ్డిగూడెం నుంచి తిరిగి వెళ్లారు. చంద్రాలగూడెం, ఉల్వనూరు ప్రజలు రేగళ్ల నుంచి నవభారత్‌కు తిరిగి వచ్చారు. నీరు వదులుతున్నట్లు కేటీపీఎస్ అధికారులు సైరన్లు రాత్రి కొట్టి తెల్లవారుజామున గేట్లు వదిలారు.

7న ఖమ్మంలో జనసేన శిబిరం

(మొదటి పేజీ తరువాయి) ఈ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారందరికీ ఈ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా శిబిరం వివరాలు, సమయాన్ని జనసేన ప్రతినిధులు తెలియజేస్తారన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు శిబిరం వేదిక వద్ద తమ పేరు నమోదు చేసుకొని జనసేన తలపెట్టిన యజ్ఞంలో పాల్గొనవచ్చన్నారు. ఈ వివరాలు మరోసారి తెలుసుకోవడానికి జనసేన ఫేస్‌బుక్ పేజీని చూడాలని పవన్‌కల్యాణ్ సూచించారు.

జలాశయాల్లో జలకళ

(మొదటి పేజీ తరువాయి) వానలు కురవడంతో పంట చేలు ఊపిరి పోసుకొన్నాయి. ఈనెల 19 వరకు ఖమ్మం జిల్లా చింతకాని, బోనకల్లు, ఖమ్మం అర్బన్, వేంసూరు, ఎర్రుపాలెం మండలాల్లో పడాల్సిన వర్షం కంటే అధికంగా కురిసింది. మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గుండాల, జూలూరుపాడు, కొత్తగూడెం, బూర్గంపాడు మండలాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు చేసుకుంది. మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం పడింది. చర్ల మండలంలోని తాలిపేరు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఇన్‌ఫ్లో భారీగా వచ్చిచేరుతోంది. దాంతో దిగువ గోదావరికి తాలిపేరు 11 గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మూడు గేట్లు ఎత్తి నీటిని కిందకు వదిలారు.

ప్రాజెక్టుల వారీగా నీటి సామర్థ్యం

ఉభయ జిల్లాల పరిధిలో చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అవి పొంగిపొర్లుతున్నాయి.

ఖమ్మం జిల్లావ్యాప్తంగా 651.2 ఎంఎంల వర్షపాతం నమోదు చేసుకోగా జిల్లా సారాసరి 32.6 ఎంఎంలుగా గణించారు. జిల్లాలో ఇప్పటి వరకు పడాల్సిన సాధారణ వర్షపాతం 11,171.3 ఎంఎంలు కాగా పడిన వర్షం 11,857.8 ఎంఎంలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో..

భద్రాద్రికొత్తగూడెం జిల్లాను వరుణుడు ముంచెత్తుతున్నాడు. జిల్లా వ్యాప్తంగా 700.6 ఎంఎంల వర్షపాతం నమోదు కాగా జిల్లా సరాసరి వర్షపాతం 41.2 ఎంఎంలుగా గుర్తించారు. జిల్లాలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 11,039.5ఎంఎంలు కాగా 12,414.8ఎంఎంల వర్షపాతం నమోదు చేసుకోవడం విశేషం.

ఖమ్మం జిల్లాలో..

మండలం	పడిన వర్షపాతం (ఎం.ఎం.లలో..)
సింగరేణి	21.2
కామేపల్లి	22.2
ఖమ్మం గ్రామీణం	17.4
తిరుమలాయపాలెం	29.4
కూసుమంచి	31.8
నేలకొండపల్లి	23.6
ముదిగొండ	27.2
చింతకాని	15.6
ఖమ్మం అర్బన్	29.2
కొణిజర్ల	38.4
ఏన్కూరు	29.0
కల్లూరు	32.8
పెనుబల్లి	56.8
సత్తుపల్లి	54.2
వేంసూరు	48.6
తల్లాడ	35.8
వైరా	32.8
బోనకల్లు	44.2
మధిర	34.6
ఎర్రుపాలెం	26.4
జిల్లా మొత్తం	651.2

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: ఆనందోబ్రహ్మ
మహేశ్వరీ: నేనే రాజు నేనే మంత్రి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు నేనే మంత్రి
శాంతి: లై

భద్రాద్రి రామాలయ వేళలు



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు


ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామి వారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1,116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2,500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

\- భద్రాచలం, న్యూస్‌టుడే

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

వాన జోరు.. వరద హోరు


దుమ్ముగూడెం: పర్ణశాల వద్ద సీతవాగు పొంగడంతో మునిగిన విగ్రహం


సత్తుపల్లి: బేతుపల్లి ప్రాజెక్టు అలుగు దూకుతున్న వరద నీరు


ఖమ్మం నగరంలో వర్షం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లాలోని ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రస్తుతం తగ్గుతున్నప్పటికీ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేస్తున్నారు. శనివారం ఉదయానికి సుమారు 20 అడుగులకు వరద పెరిగింది. ఆ తర్వాత నెమ్మదిగా తగ్గి సాయంత్రం 5 గంటలకు 19.6 అడుగులకు పడిపోయింది. చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. 11 గేట్లు ఎత్తి ఉంచి 42 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నారు. పలు వంతెనలు నీట మునిగాయి. వాజేడు మండలంలో శుక్రవారం 17.3 మిమీ కురిసిన వర్షం, శనివారం ఏకంగా 64.3 మిమీ వర్షపాతం నమోదైంది.

– న్యూస్‌టుడే, బృందం


కొత్తగూడెం గ్రామీణం: పెనుబల్లి వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగు


చర్ల: బత్తినపల్లి వద్ద పొంగుతున్న వాగు


మణుగూరు ఓసీ గనిలో నిలిచిన వరద నీరు


చర్ల: నీటమునిగిన పగిడివాగు వంతెన పైనుంచి వస్తున్న ఆటో


అశ్వారావుపేట: నందిపాడులో కొట్టుకుపోయిన వరి నాట్లు


మధిర: ఈదా వద్ద కూలిపోయిన మహావృక్షం

సెప్టెంబరు 19న రాష్ట్ర వ్యాప్త కార్మిక సమ్మె

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కనీస వేతనాల జీవో విడుదల కోసం సెప్టెంబర్ 19న నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం శనివారం కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిబాబా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 52 పరిశ్రమలు, సంస్థలలో 5 నుంచి 10 ఏళ్ల క్రితమే జీవోల కాలపరిమితి ముగిసినా ప్రభుత్వం కొత్త జీవోలు ఇవ్వడం లేదన్నారు. యజమానుల మెప్పు కోసం తెరాస ప్రభుత్వం కార్మికుల పొట్టలు కొడుతుందని ఆరోపించారు. రూ.18 వేల కనీస వేతనం, డీఏ ఒక పాయింట్‌కి రూ.10.50 నిర్ణయిస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలను కార్మికుల కష్టం రూపంలో ప్రభుత్వం యజమానులకు దోచిపెడుతుందని విమర్శించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీల వేతనాలు పెంచుకుంటూ పోతున్న తెరాస ప్రభుత్వానికి కాయ కష్టం చేసే కార్మికుల గోడు పట్టడం లేదా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక, మధ్యాహ్న భోజన, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచకుండానే పెంచినట్లు ప్రచారం చేయడం తెరాస దిగజారుడుతనానికి నిదర్శమన్నారు. ఆశా వర్కర్లకు, వీవోఏలకు పెరిగిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కె.బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు పద్మ, శ్రీధర్, అర్జున్, అనీల్, సదానందం, కృష్ణ, విద్యాసాగర్, వీరన్న, కృష్ణయ్య, సత్యనారాయణ, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.సాయిబాబా

భద్రాచలం

కూరగాయల ధరలు

భద్రాచలం: ఉల్లిపాయలు 15, టమాట 60, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 80, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 80, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమ దుంపలు 40, ఆనప 15, కాకర 40.

సీతానగరంలో దొంగతనం

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: సీతానగరంలో శుక్రవారం రాత్రి ఓ సెల్‌ఫోన్ దుకాణంలో దొంగతనం జరిగింది. చర్ల మండలం రాళ్ళగూడెం గ్రామానికి చెందిన అజరుద్దీన్ సీతానగరంలో రెండు సంవత్సరాల నుంచి సెల్‌ఫోన్‌లు, ఫ్యాన్సీ వ్యాపారం చేస్తున్నారు. తలుపులు పగులగొట్టి దుకాణం లోపలకు రూ.50 వేల విలువైన సెల్ ఫోన్లు, మరికొన్ని ఫ్యాన్సీ సామగ్రి ఎత్తుకెళ్లారు. ఎస్సై బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: భద్రాచలం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘం భవనం కూనవరం రోడ్‌లో 22వ తేదీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జీవరత్నం, కార్యదర్శి మధుసూదనరావు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. మెడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ వారిచే విశ్రాంత ఉద్యోగులకు నేత్ర పరీక్షలు చేసి సమస్యలు పరిష్కరించేందుకు పలువురు వైద్యులు హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంట వరకు కంటి పరీక్షలు చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కార్యదర్శి భూషణరావు కోరారు. ఉద్యోగుల హెల్త్ కార్డులు తప్పని సరిగావెంట తెచ్చుకోవాలని తెలిపారు.

అనాథ విద్యార్థులకు అన్నదానం



అనాథ విద్యార్థులకు పాలు, పండ్లు, అన్నదానం చేస్తున్న దృశ్యం

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన రంజిత్ నాయక్, వసంతల కుమార్తె చేతన పుట్టిన రోజు సందర్భంగా శనివారం భద్రాచలం పక్కన గల ఎట్టపాకలోని కాహల్ విద్యార్థుల అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అనాథ విద్యార్థులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు.

రోగులకు పండ్లు పంపిణీ

దుమ్ముగూడెం,న్యూస్‌టుడే: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లక్ష్మీనగరంలో ఫొటోగ్రాఫర్ల సమావేశం జరిగింది. ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పలువురు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ములకపాడు పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండలశాఖ అధ్యక్షుడు పూదోట విజయ్‌కుమార్, మండల కార్యదర్శి పుట్టా మూర్తి, కోశాధికారి పిలక నాగేశ్వరరావు, ఫొటోగ్రాఫర్లు సాగర్, నరేష్, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

తాలిపేరు.. వరద హోరు

❖ స్వల్పంగా వరద పెరిగే అవకాశం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రస్తుతం తగ్గుతున్నప్పటికీ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఐదు రోజుల కిందట తగ్గుముఖం పట్టిన గోదావరి అప్పటి నుంచి నిదానించింది. మళ్లీ రెండ్రోలుగా కురుస్తున్న వర్షాలతో చుట్టుపక్కల ఉన్న వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రభావంతో శనివారం ఉదయానికి సుమారు 20 అడుగులకు వరద పెరిగింది. ఆ తర్వాత నెమ్మదిగా తగ్గి సాయంత్రం 5 గంటలకు 19.6 అడుగులకు పడిపోయింది. ఇంకా కొద్దిగా తగ్గినప్పటికీ నేడు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ వరదతో ఎలాంటి ప్రమాదం లేదని భావిస్తున్నారు. ఆగకుండా వాన పడుతుండడంతో ఈ ప్రభావం స్నానఘట్టాల వద్ద స్పష్టంగా కనిపించింది. ఇటువైపు వచ్చే భక్తుల రద్దీ తగ్గిపోవడంతో పసుపు, కుంకుమ, అగర్‌బత్తీలు, కొబ్బరియలు విక్రయించే కొన్ని దుకాణాలు మూసేసి కనిపించాయి. శని, ఆదివారాలలో బేరాలు బాగా ఉంటాయని సరకు తెచ్చుకున్న చిరు వ్యాపారుల ఆశలకు వరుణుడు గండి కొట్టాడు.

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. 11 గేట్లు ఎత్తి ఉంచి 42 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం ఎగువనున్న చింతవాగు, రోటెంత వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తూ 'తాలిపేరు'లో కలుస్తున్నాయి. దీంతో వరద ప్రవాహం మాటిమాటికీ పెరుగుతోంది. మరోపక్క జలాశయం దిగువనున్న పగిడివాగు ప్రమాదస్థాయిలో ప్రవహిస్తోంది. దీంతో తేగడ వద్ద తాలిపేరు లోలెవల్ చప్టా నీటమునిగింది. తేగడ నుంచి జంగాలపల్లి వరకు వెళ్లే రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. తేగడలోని హైలెవల్ వంతెన వద్ద 'తాలిపేరు' పరవళ్లు తొక్కుతూ గోదావరిలో కలుస్తోంది. అడవుల్లో కురిసిన జోరువానకు వాగులు, వంకలు పొంగుతున్నాయి. ప్రాజెక్టు నుంచి పెదమిడిసిలేరు వెళ్లే రహదారిలోని పగిడివాగు వంతెన నీట మునిగింది.



ఎర్రంపాడు- చెన్నాపురం అటవీగ్రామాల మధ్యలో పొంగుతున్న వాగులు



కస్తూర్బా విద్యాలయానికి వెళ్లే మార్గంలో వర్షపు నీటిలోనే వెళుతున్న ఆటో

నీట మునిగిన ఈతవాగు వంతెన

మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఈతవాగు వంతెన నీటమునిగింది. దీంతో మండల కేంద్రం నుంచి గొంపల్లి, లింగాపురం, కొత్తపల్లి, మొగళ్లపల్లి గ్రామాలకు తాత్కాలికంగా రాకపోకలు నిలిచిపోయాయి. అటవీ గ్రామాల్లో వాగులు పొంగడంతో బత్తినపల్లి, రామచంద్రాపురం అటవీ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. మరోపక్క చింతకుంట అలుగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. చెరువులు నిండు కుండలయ్యాయి.

ముంచెత్తిన వాన..

వాజేడు, న్యూస్‌టుడే: మండలాన్ని ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం ముంచెత్తింది.. వర్షాకాలం ప్రారంభమైననాటి నుంచి వానకోసం ఎదురు చూస్తున్న కర్షకులకు కుండపోతలా కురుస్తున్న వర్షం వాగులు, వంకలను నింపింది. వాజేడు మండలంలో శుక్రవారం 17.3 మిమీ కురిసిన వర్షం, శనివారం ఏకంగా 64.3 మిమీ వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పంటపొలాలన్నీ వరద నీటితో నిండిపోయాయి. పల్లపు ప్రాంతాలలోని వరినాట్లు వేసిన పంటపొలాలు వర్షం, వరద నీటితో నిండిపోయాయి. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కురుస్తున్న వర్షంతో వాగులన్నీ నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. బొగత జలపాతం నుంచి వస్తున్న వరద నీటితో చీకుపల్లివాగు నిండుగా ప్రవహిస్తోంది.

వర్షం.. హర్షం

వెంకటాపురం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా విస్తారంగా వర్షం కురుస్తోంది. శనివారం ఉదయం ఇక్కడ 5.8 సెంటీ మీటర్ల వర్ష పాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఇన్నాళ్లు మురిపించి మాయమైన వరనుడు కరుణ చూపడంలో రైతాంగంలో హర్షం వ్యక్తమైంది. పంటలకు ప్రాణం పోసినట్లైందనే అన్నదాతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏకదాటిగా ముసురుకొచ్చిన వర్షంతో లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు చేసింది. పలు చోట్ల రహదారులు ఛిద్రంగా మారాయి. వాగులు, వంకల్లోకి వర్షపునీరు చేరింది.

లక్ష్య సాధనలో అలసత్వంపై ఆగ్రహం

నిర్దేశించిన మొక్కలను నాటాల్సిందేనని స్పష్టం

వాజేడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో మండల అధికారుల అలసత్వంపై ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి చక్రధరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన హరితహారం సమీక్షా సమావేశంలో ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలను నాటడంలో అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. తెలంగాణకు హరిత హారం కార్యక్రమం ప్రారంభమైన 40 రోజుల్లో కేవలం 1.25 లక్షల మొక్కలను మాత్రమే నాటడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం విధించిన గడువులోగా 4.10 లక్షల మొక్కలను తప్పనిసరిగా నాటాలని సూచించారు. ప్రభుత్వం విధించిన గడువుకు మరో ఐదురోజులు అదనంగా తీసుకుని నిర్దేశించిన 4.10 లక్షల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ్ జయహో కార్యక్రమం చేపట్టిన గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో అతి తక్కువ మొక్కలను మాత్రమే నాటారంటూ ఇందిరా క్రాంతి పథం ఏపీఎంపై అసహనం వ్యక్తం చేశారు. గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో కేవలం 3 వేల మొక్కలను మాత్రమే నాటిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హరితహారంలో సాంకేతిక, క్షేత్ర సహాయకులు అంకితభావంతో మొక్కలను నాటించడంలో కృషి చేయాలని సూచించారు. హరితహారం లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. హరిత హారం సమీక్షా సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఉపాధి, ఇందిరాక్రాంతి పథం సిబ్బంది తదితరులు ఉన్నారు.



గడువులోగా హరితహారం మొక్కలను నాటాలంటున్న ఐటీడీఏ పీవో చక్రధరరావు

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



గిరిజన విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్న దాతలు

చర్ల, న్యూస్‌టుడే: చర్లలోని వనవాసీ విద్యార్థి నిలయంలోని గిరిజన విద్యార్థులకు తెదేపా సీనియర్ నాయకుడు దివంగత ఎం.ఎస్. నానాజీ జయంతి సందర్భంగా శనివారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో క్రీడా సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రవీందర్ బాబు, ముమ్మనేని సంపన్, దొడ్డా ప్రభుదాస్, విద్యాలయం ఇన్‌ఛార్జి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షంలోనూ జలపాతం సందర్శన

వాజేడు, న్యూస్‌టుడే: మేఘావృతమైన ఆకాశం.. ఎడతెరిపి లేకుండా కుండపోతలా కురుస్తున్న వర్షం.. ఏకధాటిగా కురుస్తున్న వర్షంలోనూ బొగత జలపాతంలో పర్యాటకులు ఉల్లాసంగా గడిపారు. మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో బొగత జలపాతం ఉవ్వెత్తున పొంగి ప్రవహిస్తోంది. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వరద నీటి పరవళ్లలో పర్యాటకులు ఉల్లాసంగా గడిపారు. దూరప్రాంతాలనుంచి వచ్చిన పర్యాటకులకు శనివారం నాటి బొగతజలపాతం పరవళ్లు ఉల్లాసాన్ని కలిగించింది.



జలపాతం వరద నీటిలో కేరింతలతో ఉల్లాసంగా గడుపుతున్న పర్యాటకులు

భద్రాచలం

అధ్వానంగా బస్‌షెల్టర్‌లు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం, నడికుడి, ఖాల్సారేగుబల్లి, తూరుబాక, చిననల్లబెల్లి, పర్ణశాల క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న బస్‌షెల్టర్‌లు అధ్వానంగా తయారయ్యాయి. కొద్దిరోజుల నుంచి బస్‌షెల్టర్‌లు మరమ్మతులకు గురయ్యాయి. ఫ్లోరింగ్‌లు దెబ్బతిని, గోడలు బీటలువారాయి. బస్‌షెల్టర్‌లు చుట్టూ పారిశుద్ధ్యం లోపించి చెత్తా చెదారంతో ఉన్నాయి. బస్సులు, ఇతర వాహనాల కోసం బస్‌షెల్టర్‌లలో కొద్దిసేపు నిల్చుంటున్న ప్రయాణికులకు సౌకర్యంగా ఉండటం లేదు. కనీసం బస్‌షెల్టర్‌లలో కూర్చోవడానికి సరైన బల్లలు లేవు. శుభ్రతపై ఎప్పటికప్పుడు అధికారులు దృష్టి పెట్టకుండా వదిలేశారు. రూ.వేలాది వ్యయం చేసి నిర్మించిన బస్‌షెల్టర్‌లు రానురాను అధ్వానంగా తయారవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధ్వాన పరిస్థితిపై దృష్టిపెట్టాలని అధికారులను కోరుతున్నారు.



మరమ్మతులకు గురైన నడికుడి క్రాస్‌రోడ్డు వద్ద బస్‌షెల్టర్

అన్నదాతల ఆధారాన్ని విచ్ఛిన్నం చేయొద్దు

వెంకటాపురం, న్యూస్‌టుడే

✷ ఏవీటీ మిరప సాగుతోనే ఆర్థిక భరోసా

ఆరుగాలం రెక్కల కష్టాన్ని నమ్ముకున్న అన్నదాతలకు బహుళ ఒప్పంద మిరప సాగు ఏళ్లుగా ఆర్థిక భరోసాగా నిలుస్తోందని రెవెన్యూ, వ్యవసాయశాఖల అధికారులకు రైతులు నివేదించారు. మన్యం రైతాంగానికి పదిహేనేళ్లుగా చేయూత నిస్తున్న ఏవీటీ మిరప సాగుపై రాజకీయ రంగు పులుముతూ విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను విరమించుకోవాలంటూ మండలంలోని రైతులు శనివారం ఆందోళన నిర్వహించారు. పాలెం, పాత్రాపురం, ఉప్పేడు, గొల్లగూడెం, టేకులబోరు, వెంకటాపురం, రామచంద్రాపురం, సూరవీడు ప్రాంతాలకు చెందిన రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి జోరున వర్షంలోనూ అధికారులను కలిసి మొరపెట్టుకున్నారు. నేలతల్లిని నమ్ముకుని చమటోడ్చుతున్న తమ పంటకు బహిరంగ విపణిలో కన్నా అధికంగానే ధరను కల్పిస్తూ గిరిజన, గిరిజనేతర సన్న చిన్నకారు రైతాంగానికి ఏవీటీ సంస్థ ఆర్థికంగా భరోసాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కంపెనీతో పాటు మరో ఐదు కంపెనీలు ఇక్కడ రైతులకు ఒప్పంద మిరప సాగును చేయిస్తూ సకాలంలో పంటను కొనుగోలు చేయడంతో పాటు సొమ్ములను చెల్లిస్తోందని విన్నవించారు. అన్నదాతలకు వెన్నుదన్నుగా ఉంటున్న ఏవీటీ సాగుపై ఇటీవలి కాలంలో కొందరు రాజకీయం చేస్తూ రైతుల మధ్య వైషమ్యాలను పెంచిపోషించే ప్రయత్నాలు చేస్తున్నారని తుండు దెబ్బ గిరిజన సంఘం నాయకుడు, రైతు బొగ్గుల భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఏవీటీ ద్వారా మిరప సాగు విస్తీర్ణాన్ని కేటాయిస్తే రైతులే స్వతహాగా ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, పెట్టుబడులను సమకూర్చుకుని జీవనోపాధి పొందుతుంటే అకారణమైన విమర్శలు చేస్తూ మిరప సాగును ఇక్కడి నుంచి తరలిపోయేలా పలువురు ఆందోళనలు చేపట్టడం సరైంది కాదని విన్నవించారు. ఏటా కొందరికి కేటాయిస్తుండగా ఇటీవల రైతులతో కంపెనీ ప్రతినిధులు జరిపిన చర్చల్లో సైతం ఇంకొందరు రైతాంగానికి సాగును కేటాయించాలని తామే విజ్ఞప్తి చేశామని దీంతో సంస్థ నిర్దేశించుకున్న, నిబంధనల మేరకే విస్తీర్ణాన్ని ఎంపిక చేస్తారని ప్రతినిధులు సూచించినట్లు వివరించారు. రాజకీయ రంగును పులుముతూ విభేదాలు సృష్టిస్తే ఒప్పంద సాగును సంస్థ తొలగించే అవకాశాలు మెండుగా ఉన్న నేపథ్యంలో అన్ని వర్గాలు అన్నదాతల శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేసి, ఒప్పంద సాగును పొందిన తామంతా నారులను సిద్ధం చేసుకున్నామని, క్షేత్రాలను సైతం సాగుకు యోగ్యంగా మలుచుకొని రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.



తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

❖ మండల పర్యటనకు వచ్చిన ఏటూరునాగారం ఏడీఏ సుధాకర్‌ను ఇక్కడి వ్యవసాయ గిడ్డంగి వద్ద రైతాంగం కలిసి మొరపెట్టుకున్నారు. ఏవీటీ సాగును ఇక్కడి నుంచి తొలగిస్తే తామంతా ఆర్థికంగా చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉన్నట్లు వివరించారు. మన్యం సునీల్ బాబు, వెంకట్రావ్, గోవింద్, భిక్షపతి, బుజ్జి, పలు గ్రామాలకు చెందిన వందల సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

వంతెన పైనుంచి వాహనం బోల్తా

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆర్లగూడెం-లచ్చిగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగులో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు స్కార్పియో వాహనం అదుపు తప్పి వాగులో పడింది. ఒడిషా రాష్ట్రం మల్కన్‌గిరి ప్రాంతానికి చెందిన ప్రభాస్, సిద్దార్థ అనే ఇద్దరు యువకులు పనులు ముగించుకొని వాహనంలో ఆర్లగూడెం మీదుగా తమ ఇళ్లకు వెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఆర్లగూడెం-లచ్చిగూడెం గ్రామాల మధ్య ఉన్న వంతెన వద్ద ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి నేరుగా వాగులో పడింది. దీంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలై తెల్లవార్లు వాహనంలోనే అపస్మారక స్థితిలోనే ఉన్నారు. శనివారం ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న కొంతమంది స్థానికులు చూసి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు.



వాగులో పడిన స్కార్పియో వాహనం

ముమ్మరంగా ఆబ్కారీ శాఖ దాడులు



సారా అమ్ముతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఆబ్కారీ పోలీసులు

శిల్పినగర్(భద్రాచలం పట్టణం), న్యూస్‌టుడే: భద్రాచలం అబ్కారీ శాఖ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీ, అశోక్‌నగర్‌కాలనీ, రెవెన్యూకాలనీ, జగదీశ్‌కాలనీ, చప్పిడి దిగువ, శిల్పినగర్, కొర్రాజులగుట్ట, సారపాక, గాంధీనగర్, భాస్కరనగర్, ఇరవెండి, మోతె గ్రామాలలో దాడులు నిర్వహించి నాటు సారా రవాణా చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఆబ్కారీ సీఐ జయశ్రీ తెలిపారు. వారి వద్ద నుంచి ఇక ద్విచక్ర వాహనం 8 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని ఇద్దరి వ్యక్తులను రిమాండుకు పంపినట్లు తెలిపారు. దాడులలో సిబ్బంది శైలజ, వీరబాబు, ఆలీం పాల్గొన్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

మోరంపల్లిబంజర (బూర్గంపాడు), న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోరంపల్లిబంజరకు చెందిన ఫొటోగ్రాఫర్ జి.సాయికుమార్ కుటుంబానికి 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం' సందర్భంగా శనివారం సాయం అందజేశారు. చేతికందిన కుమారుణ్ని కోల్పోయిన సాయికుమార్ తల్లి రమణకు అతని సహ ఫొటోగ్రాఫర్లు నిత్యావసరాలు, రూ.2,000 నగదును సాయంగా అందించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు, రామకృష్ణ, నాగరాజు, నవీన్, రాజు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఇటీవల రెండు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం కూడా కురిసిన వర్షానికి కొన్నిచోట్ల రహదారులపైకి నీరుచేరి రోడ్లు మునిగిపోయాయి. ములకపాడు ప్రాథమిక పాఠశాల శ్లాబ్ దెబ్బతిని దాదాపు శిథిలావస్థకు చేరింది. తరగతి గదుల్లో వర్షం నీరు చేరడంతో అక్కడ చదువుతున్న దాదాపు 35 మంది విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులు తరగతి గదుల్లో వర్షం నీటిలో గోనె బస్తాలు వేసుకొని కింద కూర్చొని పాఠాలు వినాల్సిన దుస్థితి ఏర్పడింది. పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని అధికారులు దృష్టికి స్థానికులు తీసుకెళ్లినా ఇంతవరకు నయాపైసా మంజూరు చేయలేదు. వంట గది నిర్మించకపోవడంతో వర్షంతో తడిసిన పాతషెడ్డులోనే మహిళలు మధ్యాహ్న భోజనం వండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్నం, కూరలు వండడానికి వాటిలో ఉన్న కట్టెలు సైతం తడిసిపోవడంతో మహిళలు నానా ఇబ్బందులు పడ్డారు. ఇలా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా విద్యార్థులు, మహిళలు నానా తంటాలు పడ్డారు. ప్రజలు సైతం వర్షం కారణంగా ప్రధాన రహదారులపైకి రాకపోవడంతో రోడ్లన్నీ జన సంచారం లేక వెలవెలబోయాయి.



తడిసిన గదుల్లోనే కూర్చున్న విద్యార్థులు

గ్రామ రెవెన్యూ సేవకురాలి ఆత్మహత్య

వాజేడు, న్యూస్‌టుడే: మానసిక ఆందోళనతో గుమ్మడిదొడ్డి గ్రామ రెవెన్యూ సేవకురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో శనివారం జరిగింది. వాజేడు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన గజ్జలలక్ష్మి(56) ఈనెల 15న మానసిక ఆవేదన, ఆందోళనతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. సంఘటనను గుర్తించిన కుటుంబ సభ్యులు వాజేడులో ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. మృతురాలి చిన్నకుమారుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎందుకంత సాహసం.. జారితే తప్పదు ప్రాణాపాయం

చర్ల, న్యూస్‌టుడే: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చర్ల మండలంలోని పగిడివాగు వంతెన శనివారం నీట మునిగింది. అడవిలోని చిన్నచిన్న వాగులు వచ్చి పగిడివాగులో కలవడంతో ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి పెదమిడిసిలేరు వైపు వెళ్లే రహదారి మధ్యలోని ఈ వంతెనపై మూడు అడుగుల మేర నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉంది. అయినా నీటి మునిగిన ఆ వంతెన మీదుగా ఆటోలు, మనుషులు సాహసం చేసి దాటుతున్నారు. పట్టు తప్పిందంటే వాగులో కొట్టుకుపోవడం ఖాయం. ఇంతటి నిర్లక్ష్యం.. ఆ పాటి సాహసం చేయడం సరికాదు. ప్రమాదవశాత్తు వాగులో పడ్తే ప్రాణాలు పోవడం ఖాయం. ఇలాంటి ప్రమాదపు అంచున ప్రయాణం అవసరమా? ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వెళ్తే ఆలశ్యమైనా ప్రాణాలు దక్కుతాయి. ఈ వాగుపై వంతెన నీట మునిగిన ప్రతి సందర్భంలోనూ ఇదే తంతు సాగుతోంది. ప్రమాదం చెప్పి రాదు సుమా.. తస్మాత్ జాగ్రత్తగా ఉంటేనే మంచిది.



వంతెనపై నీటి ప్రవాహంలో పెదమిడిసిలేరు వైపు వెళ్తున్న భార్యభర్తలు

EENADU THE WAY CLASSIFIEDS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696



Sai Kakatiya Auto Services Hyundai Authorised Service Center, GopalaPuram, Wyra Road, Khammam Since 1991. Phone: 08742-227536, Call: 9848440844

VEHICLES FOR SALE

2013 Model Mahindra Maximo 7 Seater Van own no plate Van well condition for Sale. Cont: 9866334456



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహాంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

రూ 25,000 పెట్టుబడితో మంచి సంపాదన గల ప్ర॥ కొరియర్ కంపెనీని మీఏరియాలో నడుపుటకు ఫ్రాంచైజీకి ఆహ్వానం. HYD ✆ 7416910457, www.kitecouriers.in

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారుతున్నారా? అయితే మేమున్నాము.. గాయత్రి ప్యాకర్స్ అండ్ మూవర్స్, ఖమ్మం. Cell: 9247881187, 9393769347 (All Over India).

READYMADE & TEXTILES

సూరత్ శారీస్, మీనా కాటన్, బనారస్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీలు, బ్లౌజులు, లైనింగ్, లెగ్గిన్స్, టాప్స్, హోల్ సేల్ వ్యాపారం. సూరత్ టెక్స్‌టైల్ ఏజెన్సీ, అజీజ్ స్ట్రీట్, ఖమ్మం. 9542737379



ARCHITECT & ENGINEERS

మీరు కొత్త ఇంటిని నిర్మించుకోవాలనుకుంటున్నారా? మీ స్థలాన్ని బట్టి Hyd ప్రముఖ సివిల్ ఇంజనీర్‌ల వాస్తుకు అనుగుణంగా ప్లాన్ మరియు వెలివేషన్, డిజైన్ చేయబడును. సంప్ర: 7793993124, 9000901269



Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

SCHOOLS & COLLEGES

కార్పోరేట్ స్కూల్ స్థాపించుటకు ఖమ్మం జిల్లాలోని ముఖ్య పట్టణాల నందు బిల్డింగ్ రెంట్‌కు కావాలి. ప్రభుత్వ గుర్తింపు పొంది నడపబడుతున్న స్కూల్స్ ఉన్నా వాటిని కొనగలుగుతాము. బిల్డింగ్స్ మాత్రము రెంట్‌కు తీసుకుంటాము. ఆసక్తిగల వారు సంప్ర: ✆ 9133306715, 9110750287.

SPOKEN ENGLISH

Greeting from Medha Language Theatre, Spoken English Simplified by Dr. A.Chiranjeevi, New Bath Commences from 21st August. Cont: 9618298908, 08742-298989

ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు కొత్త బ్యాచ్‌లు ప్రారంభం. Vivekananda Institute of Human Excellence (VIHE), భద్రాద్రి బ్యాంక్ పైన, నెహ్రూనగర్, ఖమ్మం. Cell: 9885707290, 8466056999

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

HOME TUTIONS

Venu Home Tutions. I to Inter All Subjects. EMCET, IIT, JEE, Spoken English Welcome to Tutors. Cell: 9581090860, 9059397379

City Home Tutions: Class I - X (State & CBSE), IIT All Subj. by Exp. Teachers (Welcome to Tutors) Cell: 9177043740, 9848190517

Success Home Tutions. I - X (State & C.B.S.E, I.T.I) Inter All లకు 100% School / College Facultyతో హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. Wanted Tutors (M/F) Urgently. Cell: 9701167030

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505







ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గా ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.



FLAT FOR SALE

వైరా, K.K. Towersలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కలవు. 100% లోన్ సౌకర్యంతో అమ్మబడును. ఖమ్మం కరుణగిరిలో అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ కలవు. Cell: 9247899339

ఖమ్మంలో కోర్టు ప్రక్క లైనులో ఐశ్వర్య టవర్స్, A- బ్లాక్‌లో ప్లాటు నెం: 305, 1474 స్క్వేర్ ఫీట్స్, 3 BHK, కబోర్డ్స్, సీలింగ్, కార్ పార్కింగ్ సౌకర్యాలతో అమ్మకానికి కలదు. 9440289327, 9492213441

HOUSE FOR SALE

2BHK Independent Houses @ 22.54 Lakhs Shamirpet at Genome Valley Companies HMDA Approved Avail PMAY Benifitis. ✆ 9121456758

ఖమ్మం వరంగల్ X రోడ్ సాయి ప్రభావత్ నగర్‌లో తూర్పు 133, తూర్పు 200, పడమర 150, పడమర 200, పడమర 133 గజాలు గల కట్టబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. Cell: 9492440300

ఇండ్లు అమ్మబడును. పాండురంగాపురం: 8886810261, సూర్యనగర్: 9908997559, రిక్కాబజార్: 9848182944, 9705979826

28 లక్షల 50 వేలకు B.B.నగర్ దగ్గరలో HMDA గే॥ కమ్యూనిటిలో Indp 2 BHK ఇంట్లో A/c, T.V, ఫుల్‌ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్. Ph: 9059959696

ఖమ్మం నుండి మారెమ్మ గుడి వైపు శ్రీ ఆదిత్య టౌన్‌షిప్ నందు 155 నార్త్ ఫేసింగ్, 165 వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలవు. 95% బ్యాంక్‌లోన్ సౌకర్యం. సెల్: 7731054616

కొత్తగూడెం శ్రీనగర్ 5వ లైన్‌లో పిల్లర్స్‌తో RCC 4 రూమ్స్ 200 గజాలు, EAST ఫేస్ రీసెంట్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సెల్: 9705860346,8187030346

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Hyd- యాదగిరిగుట్ట దగ్గర్లో వంగపల్లి నుండి మోటకొండూర్ మండల హెడ్ క్వార్టర్స్ ఆనుకొని DTCP అప్రూవ్డ్ Plots చ॥గ॥ 1899/- స్పాట్ రి॥ వాయిదాల పద్ధతి కలదు. శ్రీనివాస్: 9348012357

ఖమ్మం కార్పొరేషన్, రూరల్ పరిధిలో ఓపెన్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, ప్లాంటేషన్ ప్లాట్స్ మరియు ఇండిపెండెంట్ హౌజెస్ 25 లక్షల నుండి 55 లక్షల వరకు కలవు. మీకు నచ్చిన విధంగా క్వాలిటీ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. శ్రీ కనిష్క ఇన్‌ఫ్రా డెవలపర్స్, సంప్ర॥ 8019787888, 7013315022

" ముద్ర రిసార్ట్స్ " రామోజీఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. Ph: 8639158765.

ఓపెన్ ప్లాట్స్: ఖమ్మం 3 కి.మీటర్ల దూరంలో మహబూబాబాద్ వైపు బ్లాక్ టాప్ రోడ్స్, కరెంట్, ల్యాండ్ కన్వర్షన్ ఇంటి నిర్మాణానికి అనువైన ప్లాట్ (ఈస్ట్ / వెస్ట్ ప్లాట్స్) అమ్మబడును. సెల్: 9989314086, 7993841894.

బోనగిరి & యాదగిరిగుట్ట ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఎర్రచందనం మొక్కలతో, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టండి. అధిక లాభాలు పొందండి. తక్కువ సమయంలో కేవలం 1656/- చ॥గ॥ 24 గం॥ సెక్యూరిటీ, లైఫ్‌టైం ఫ్రీ. మెయింటనెన్స్ ✆ 9396677876

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049.

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

భద్రాచలం రాజవీధి మెయిన్‌రోడ్‌లో రామాలయంకు 500 మీ॥లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలం 27 సెంట్లు, 43X300 కలది అమ్మబడును. కాటేజీలు, సత్రము, హోటల్ వగైరాలకు అనువైనది. సెల్: 9848379704

హైద్రాబాద్‌లో కోహెడ, తొర్రూర్, సాగర్ పంపు, బాటసింగారం, మజీద్‌పూర్, గుంతపల్లి, మల్కాపూర్, తూఫ్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

COMMERCIAL SPACE FOR SALE

Nalgonda Town 2000 Syds 40000 Sft Const Approx 3 Lacs Rental Income RP Main Road. Cont: Consultant Chandran ✆ 9912247414

LEASE/RENT

2Staired Building with 20 Rooms & Shed on 2nd Floore at Srinagar Colony for Rent or Lease very suitable for Hostel. Cont: 9866334456

పెట్రోల్ బంకులకై, మెయిన్ రోడ్ స్థలం / లీజు / అమ్మకానికి కలదు. కావాల్సిన వారు సంప్రదించండి. మరియు మేనేజర్ కావలెను. ఖమ్మం సెల్: 9885141117

WANTED

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766



ఖమ్మం, బైపాస్ రోడ్, బ్యాంక్ కాలనీ, Opp: Orchid హోటల్, 3000 SFT కలిగిన కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెకు ఇవ్వబడును మరియు సింగిల్ షెట్టర్ కూడా. సంప్ర: 9848565829, 9848256688

Tolet 2 బెడ్రూమ్, హాల్, కిచెన్ విత్ కప్‌బోర్డ్స్, Flat No. 204, Central టవర్స్, Behind బాబురావు పెట్రోల్ బంక్, నియర్ to బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్. Suitable for Office and రెసిడెన్స్. ✆ 9100091709

ఖమ్మం అజీజ్ గల్లీలోని లతా కాంప్లెక్స్ 2nd ఫ్లోర్ నందు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీ పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. Cell: 9848437929, 8897466807

ఖమ్మం TNGO's కాలనీ, రాపర్తినగర్‌లోని సింగిల్ బెడ్ రూమ్ పోర్షన్ అన్ని వసతులతో, (పార్కింగ్) ఉన్నది కిరాయికి ఇవ్వబడును. Cont: 9440333163

ఖమ్మం కోర్టు Opp., H.No:15-9-30, 3 అంతుస్థుల ఫ్లోర్‌కి 800 SFT ఆఫీసులకు, చిట్‌ఫండ్స్, ఏవైనా వ్యాపారాలు నిర్వహించుటకు అద్దెకు ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. 9948966844

ఖమ్మం కమాన్‌బజార్‌లో గల ప్రముఖ S.G. Exclusive షాపు కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. సెల్: 9440354570, 9440117285.

ఖమ్మం పంపింగ్‌వెల్‌రోడ్డు, వాటర్ ఫిల్టర్ ట్యాంక్ దగ్గర H.No: 3-5-14 గల 3 గదుల ఇళ్ళు అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర: 9490400815

COMMERCIAL

TOLET COMMERCIAL

ఖమ్మం వైరా రోడ్డు జాబిశెట్టి హాస్పిటల్ బిల్డింగ్ నందు 2వ అంతస్థులో 1450 SFTతో ఆఫీసులకు ఫ్లోరింగ్, సీలింగ్, వాల్‌కేర్, లిఫ్ట్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు.
సంప్ర: 9848070944



ఖమ్మం పట్టణంలో అన్ని హంగులతో కూడిన మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న బ్యూటీపార్లర్ అమ్మబడును. సెల్: 9505253253



Job Opportunity in MNC's Company Khammam Males Age: 18-28, Earnings 8000-15000/- Qly: 10th, Inter, Any Degree, Free Accomm ✆ 96526 05828.

MNC - Door to Door Sales Boys required (D2D). Preferably Male. Age 20-35. Earn Up to 25000 PM. Online Booking Knowledge Required. 7989334084, 9177505349.

ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా గల ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఫైనాన్షియల్ కన్సల్టెంట్ అడ్వైజర్ P / F పనిచేయుటకు మార్కెటింగ్‌లో అనుభవం గలవారు సంప్ర. 9951770723

హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029

స్టార్ హెల్త్ ఖమ్మం బ్రాంచ్‌కు సేల్స్ మేనేజర్లు కావలెను. డిగ్రీ పూర్తి చేసి ఇన్సూరెన్స్ మార్కెటింగ్ రంగాల్లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సెల్: 9849616132

ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీ నందు పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ బాయ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: 7674990087, 9948084483

Helpers with SSC/ Inter/ ITI/ Diploma. Contact: Sri Chakradhar Engg Pvt. Ltd. Beside APSEB Sub-Station, Prakash Nagar, Khammam. Cell: 9542970088

మార్కెటింగ్ అనుభవం గల వారికి గొప్ప అవకాశం ISO గుర్తింపు పొందిన సంస్థలో నెలసరి ఆదాయం 50,000 నుండి 1,00,000 వరకు పొందవచ్చు. రిటైర్డ్ ఎంప్లాయిస్ & టీచర్స్, LIC ఏజెంట్స్ & గృహిణిలు మంచి అవకాశం. 8886652686

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

కెనడా, సింగపూర్ దేశాలలో ఉద్యోగాలు చేయుటకు BE, Diploma, PG, UG పూర్తిచేసిన అభ్యర్థులు మరియు హాస్పిటాలటీ, హోటల్ మేనేజ్‌మెంట్ జాబ్స్ కొరకు ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను jobssreesai @gmail.comకు పంపగలరు. Cont: Sree Sai Vinayaka Consultency. web zsite: www.sree-saivinayaka.com, Cell: 9703553148, ఖమ్మం.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

కొత్తగూడెం భద్రాద్రి జిల్లా యందు మండలాల వారిగా ANN NEWS నందు రిపోర్టర్స్ కావలెను. సంప్ర: 9866500978, 9652464602

Wanted Teachers: 6th - 10th (EM), Telugu, Hindi, Social, Vashista Vidya Mandir, Padamata Narsapuram, Julurupad (Md). Cell: 9703076665

రక్షిత హోంకేర్ (హైద్రాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్లు నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంచైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Comతో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

వెల్డింగ్ వర్క్‌చేయుటకు వర్కర్స్ కావలెను. ఆసక్తి ఉన్నవారు సంప్ర: శ్రీ లక్ష్మీ టింబర్ మార్ట్, టింబర్ మార్కెట్, అయ్యప్పస్వామి గుడి దగ్గర, ఖమ్మం. సెల్: 9849788647

ఖమ్మం జిల్లాలో మండలాల వారీగ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 13,000. 12 గం॥ డ్యూటీ. Contact: 9642627163.

భద్రాచలం ప్రముఖ ట్రాక్టర్ షోరూంలో పనిచేయుటకు భద్రాచలం, పినపాక, దుమ్ముగూడెం పరిసర ప్రాంత యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9866856655

Lakshya Distance Education Walk in Wanted Marketing Executives for distance Education Courses. Male and Female both are applicable. Reqired for all themandals Kmm. Time: 8 AM to 4 PM, Cont: 8008219119, 7780561173

Wanted Experienced Nurses to our Childrens Home at Thanikella (vi), Konijerla (M), Qly: ANM or GNM. Contact: 8096262634, 9550198436

తెలంగాణ ఆటో ఫైనాన్స్ (వైరా రోడ్, ఖమ్మం) నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్-2, సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్-2, కలెక్షన్ ఎగ్జిక్యూటీవ్స్-2, అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 9951675553

బ్రాండెడ్ రెడిమేడ్ గార్మెంట్స్ సేల్స్ చేయుటకు సేల్స్ బాయ్స్ / మార్కెటింగ్ బాయ్స్, ఖమ్మం పరిసర ప్రాంతాల యందు కావలెను. సెల్: 9848048430

ఖమ్మం I Mobile షాపులో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన Female వర్కర్ కావలెను. సెల్: 9704014044

ఖమ్మం రోటరీనగర్ మెడ్‌ప్లస్ ఫార్మసీ నందు పనిచేయుటకు ఫార్మసీ అభ్యర్థులు (M) అర్జెంటుగా కావలెను. Cont: 9441163323, 9666650449

CATERING

Five star ఆయుర్వేద కంపెనీ ప్రొడక్ట్‌ను డిస్ట్రిబ్యూట్ చేయుటకు అభ్యర్థులు కావలెను. అందరు అర్హులే, ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాం కలదు. Cell: 8096491186

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

క్యూర్‌వెల్ హాస్పిటల్ వరంగల్ వద్ద పనిచేయుటకు ఫుల్ OBG స్పెషలిస్ట్ MD/ MS/ DGO కావలెను. సంప్ర: 9866565035/ 9440171175



కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

బూటకపు ఎన్‌కౌంటర్లకు ప్రభుత్వానిదే బాధ్యత

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కిష్టారం ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లకు మతతత్వ భాజపా ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, పోలీసులదే బాధ్యతని దీన్ని ప్రతీ ఒక్కరూ ఖండించాలని సీపీఐ మావోయిస్టు దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ పేరున శనివారం విలేకరులకు పంపిన ఓ పత్రికా ప్రకటనలో ఆరోపించారు. దోపిడీ భాజపా ప్రభుత్వం, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు, ప్రజల శత్రువైన మడకం ముద్దరాజు నేతృత్వంలో కలిసిపోయి కిష్టారం చుట్టు పక్కల గ్రామాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న అమాయక ప్రజలను పట్టుకెళ్లి అక్రమ కేసుల్లో ఇరికించి నరక యాతనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇళ్లల్లో చొరబడి చిత్రహింసలకు గురి చేసి హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల ఆగస్టు 13న రాత్రి 12 గంటల సమయంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు కిష్టారం ప్రాంతంలోని ఇత్తనపార అనే గ్రామంలోకి చొరబడి నిద్రిస్తున్న పొడియం సన్నా, వంజం ఉంగా అనే ఇద్దరు ఆదివాసీలను గాజులగట్ట అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యంత పాశవికంగా హత్య చేశారని ఆరోపించారు. బూటకపు ఎన్‌కౌంటర్‌ను నిజం చేయడానికి మావోయిస్టులు చచ్చిపోయారని టీవీల్లో, మీడియాలో అసత్యప్రచారం చేశారని ఆరోపించారు. వీటిని ప్రజలందరూ ఖండించి వీరి కుటుంబాలకు మద్దతు తెలపాలని అన్నారు. ఆగస్టు 2న మెట్టగూడ గ్రామానికి చెందిన మడివి గంగ పాల చెలిమ గ్రామానికి చెందిన కుంజా అర్జున్‌ను, ఆగస్టు 10న చినంపెంట గ్రామంలో కుంజం భీమా, మడకం ఇడమ, తుమ్మిడిగుట్ట గ్రామానికి చెందిన సోడి భీమాను పోలీసులు పట్టుకెళ్లారని అప్పట్నుంచి వీరందరూ కనపడటం లేదని ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారు మృతి



మృతిచెందిన నాగిరెడ్డి శ్రీహరి

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. పామాయిల్ పరిశ్రమ నుంచి గెలల లోడుతో శనివారం సాయంత్రం ఓ లారీ పాపాడిగూడెం మార్గంలో వెళ్తోంది. జంగారెడ్డిగూడెం వెళ్లి పాపిడిగూడెం మీదుగా తిరిగి వస్తున్న దమ్ముపేట మండలం మల్కారం పంచాయతీ లచ్చాపురానికి చెందిన నాగిరెడ్డి శ్రీహరి(40)కి ఓ మలుపు వద్ద ఈ లారీ ఎదురుపడింది. ఒకేసారి లారీ మీదకు వస్తుందని కంగారు పడటంతో మోటారుసైకిలు అదుపు తప్పి పడిపోయింది. దీంతో శ్రీహరి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలలో పాముపిల్లలు!



విద్యార్థులు, ఉపాధ్యాయులు చంపిన పాము పిల్లలు

దమ్మపేట, న్యూస్‌టుడే: మండలంలోని మందలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తాచుపాము పిల్లలు ప్రవేశించాయి. ఉదయం తరగతి గదిని తెరవగానే గదిలో ఐదు పాము పిల్లలు కనిపించాయి. దీంతో విద్యార్థులు భయకంపితులయ్యారు. వివరకు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో వాటిని చంపేశారు. పాఠశాల ఆవరణ మొత్తం బురదమయంగా ఉంది. ఆవరణను ఆనుకొని ఉన్న తోటల్లోంచి ఇలా పాములు ప్రవేశిస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు నాగుల్‌మీరా ఆవేదన వ్యక్తం చేశారు.

బ్యాంకుల వద్ద మాటేసి... జనం సొమ్ము కాజేసి...

★ పోలీసుల అదుపులో ఒడిశా దొంగలు

★ తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల చోరీలు

పర్ణశాల, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలు ప్రకాశం జిల్లా పర్చూరు పోలీసులకు చిక్కారు. ఒడిశాకు చెందిన వీరిలో ఇద్దరు దగ్గరి బంధువులు కాగా మరొకరు వారికి తెలిసిన వ్యక్తని సమాచారం. పర్చూరు యూనియన్ బ్యాంకులో నగదు డ్రా చేసుకొని తీసుకెళుతున్న వ్యక్తి ద్విచక్ర వాహనం నుంచి రూ.3 లక్షల నగదు అపహరించిన కేసుపై పోలీసుల దర్యాప్తులో నిందితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జులై 10వ తేదీన పర్చూరు మండలం దేవరపల్లికి చెందిన ముప్పాళ్ల రత్తయ్య స్థానిక యూనియన్ బ్యాంకులో రూ.3 లక్షలు నగదు డ్రా చేశారు. ఆ సొమ్మును తన ద్విచక్ర వాహనం ట్యాంకుపై ఉండే కవరులో పెట్టుకొని ఇంటికి రోడ్డులోని పాఠశాల వద్దకు వెళ్లాడు. వాహనం ఆపి కొద్ది దూరంలో పాఠశాలలో ఉన్న తన కుమార్తె, ఉపాధ్యాయురాలితో మాట్లాడుతున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి ద్విచక్ర వాహనంలోని నగదు అపహరించుకొని వెళ్లారు. వాహనం వద్ద ఇద్దరు వ్యక్తులు తచ్చాడుతున్న రత్తయ్య గమనించి అక్కడకు వెళ్లేసరికి వారిద్దరూ మరో ద్విచక్ర వాహనంపై ఎక్కి పరారయ్యారు. అనుమానంతో రత్తయ్య తన వాహనం కవరును పరిశీలించగా సొమ్ము కనిపించలేదు. తనకు కనిపించిన అగంతకులే సొమ్ము అపహరించారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల్లో లభించిన దృశ్యాలు, చరవాణి సంభాషణల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఒడిశాకు చెందిన ముగ్గురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధరించుకున్నారు. లభించిన ఆధారాలతో నిందితులు భద్రాచలంలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిందితులు భద్రాచలం, హనుమాన్ జంక్షన్, ఏలూరు, పర్చూరులలో రూ.18 లక్షల వరకు దొంగతనాలకు పాల్పడినట్లు సమాచారం. ఒడిశాలో వీరిపై పలు కేసులు నమోదు కావడంతో భద్రాచలానికి మకాం మార్చినట్లు తెలిసింది. గ్రామాల శివారు ప్రాంతాల్లో పేదలు నివసించే చోట అద్దెకు ఇల్లు తీసుకోవడం, పాత వస్తువులు అమ్మే పేరుతో పరిసరాలను గమనించడం వీరి నైజం. ముఖ్యంగా బ్యాంకుల పరిసరాలపై దృష్టి పెడతారు. రెక్కీ నిర్వహించుకొని బ్యాంకులో నగదు ఎక్కువ మొత్తంలో డ్రా చేసే వారిని వెంటాడి నగదు దోచుకుంటుంటారు. పోలీసులు వీరిని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు సమాచారం.

ఎంఆర్ టీకాల్లో భద్రాద్రి కొత్తగూడెం ప్రథమస్థానం



చండ్రుగొండలో మాట్లాడుతున్న వినోద్

చండ్రుగొండ, న్యూస్‌టుడే: మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయడంలో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ప్రోగ్రాం అధికారి వినోద్ తెలిపారు. ఆయన శనివారం చండ్రుగొండలో విలేకర్లతో మాట్లాడారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు బాలలందరికీ ఈ టీకా వేస్తారని వివరించారు. టీకాల కార్యక్రమం జిల్లాలో ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. జిల్లాలో 2.66లక్షల మందిని గుర్తించినట్లు వారిలో 80వేల మందికి పైగా వ్యాక్సిన్ వేశామన్నారు. జిల్లాని 40 యూనిట్లుగా విభజించి వ్యాక్సిన్ అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్నామని వివరించారు. రెండో విడతలో బడిబయట పిల్లలు, అంగన్‌వాడీ పిల్లలకు అంగన్‌వాడీల్లో వ్యాక్సిన్ వేస్తామని, మూడో విడతగా ఆస్పత్రుల్లో ఈ టీకా వేస్తారని తెలిపారు. నాలుగో విడత సమస్యాత్మక గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో నివసించే పిల్లలకు ఇస్తామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి నాగభూషణం, సుందర్, చండ్రుగొండ సీహెచ్‌వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ముద్దాయికి జైలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో శనివారం భద్రాచలం జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కేవీ బులికృష్ణ ముద్దాయికి 6 నెలల జైలు శిక్ష, రూ.2 లక్షల నష్ట పరిహారం, రూ.10 పది వేల జరిమానా విధించినట్లు అడ్వకేట్ తాండ్ర కిరణ్మయి తెలిపారు. భూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన గడ్డం సంపూర్ణ నుంచి అదే గ్రామానికి చెందిన ఐటీసీపీఎస్‌పీడీ ఉద్యోగి ఆర్.దుర్గాప్రసాద్, తన కుటుంబ అవసరాల నిమిత్తం రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నారు. సదరు అప్పు చెల్లించే నిమిత్తం ముద్దాయి దుర్గాప్రసాద్, సంపూర్ణ పేరు మీద రూ.7 లక్షల చెక్కు ఇచ్చారు. ఖాతాలో డబ్బు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయింది. దీంతో సంపూర్ణ భద్రాచలం ప్రథమ శ్రేణి కోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి బులికృష్ణ విచారించి దుర్గాప్రసాద్ నేరం చేసినట్లు నిర్ధరించారు. కేసులో ఫిర్యాది తరపున అడ్వకేట్ తాండ్ర కిరణ్మయి వ్యవహరించినట్లు తెలిపారు.

పురుగుమందు తాగి యువకుడి ఆత్మహత్య



సున్నం నవీన్ (దాచిన చిత్రం)

ములకలపల్లి, న్యూస్‌టుడే: అప్పుల బాధతో పురుగుమందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం... జగన్నాథపురం పంచాయతీ చింతపేట గ్రామానికి చెందిన సున్నం చిన రాజులు- చలమమ్మకు ఐదుగురు కుమారులు. వీరిది వ్యవసాయ కుటుంబం. వీరి చిన్నకుమారుడు నవీన్(20) చదువు మధ్యలోనే మానేసి తల్లిదండ్రులతో పాటు కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. నవీన్ ఇటీవల అప్పుచేసి ద్విచక్ర వాహనం కొన్నాడు. దాని కిస్తీలు చెల్లించేదుకు తండ్రిని డబ్బు అడిగాడు. తండ్రి లేవడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో నవీన్ మద్యం మత్తులో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగాడు. అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఎస్సై కుమార్ శనివారం ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, ఖమ్మం

ఆర్.సి.నెం. ఏ1/205/2017 తేది: 19-8-2017

టెండర్ నోటిఫికేషన్

ఖమ్మం జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యములో నడుపబడుచున్న (13) పాఠశాలలు మరియు (1) డిగ్రీ కళాశాలకు 2017-18 విద్యా సంవత్సరమునకు కావలసిన ప్లేట్లు, గ్లాసులు మరియు కటోరలు మరియు డిగ్రీ కళాశాలకు ఆప్రోన్లు, కాల్కులేటర్ సరఫరా చేయుటకు అధీకృత సంస్థల నుండి మరియు వ్యక్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ దాఖలు చేయదలచినవారు రూపాయలు 1000/- స్టేట్‌బ్యాంక్ వైరా బ్రాంచ్‌నందు చెల్లుబాటగునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ ప్రిన్సిపల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం, వైరా పేరుమీద తీసి టెండర్ దరఖాస్తు పొందవచ్చును.

మిగతా అన్ని వివరములకు కార్యాలయము పని దినములలో ఉదయం 10-30ని నుండి సాయంత్రం 5-00 గం॥ వరకు సమాచారం పొందవచ్చును.

Sd/- Dist. Co-Ordinator, T.S.W.R.E.I. Society, Wyra, Khammam Dt.

జాయింట్ కలెక్టర్ / ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, ఖమ్మం

టెండరు నోటీసు

మండల ప్రజా పరిషత్ కార్యాలయము, కొత్తగూడెం

టెండరు నోటీసు నెం.ఎ/187/2017 తేది: 18-08-2017

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, కొత్తగూడెం ఆవరణ యందు గల (08) ఎనిమిది దుకాణములను అద్దెకు ఇచ్చుటకై ఈ దిగువ చూపిన విధముగా సీల్డు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు స్వీకరించుటకు ఆఖరు తేది	:	28-8-2017 సాయంత్రం 5-00 గంటల వరకు
2. టెండరు షెడ్యూలు ఇచ్చుటకు ఆఖరు తేది	:	04-09-2017 మధ్యాహ్నం 1-00 గంట వరకు
3. టెండరు షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరు తేది	:	06-09-2017 3-00 గంటల వరకు
4. టెండరు తెరచు తేది మరియు సమయం	:	06-09-2017 4-00 గంటలకు

టెండరు షెడ్యూలు ధర మరియు దరావత్తును శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజాపరిషత్, కొత్తగూడెం వారి పేరున ఏదేని జాతీయము చేయబడిన బ్యాంకు నుండి విడివిడిగా తీసుకొనిన డిమాండ్ డ్రాఫ్టులను టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. అమ్మకపు పన్ను మొత్తమును డిసిటిఓ, కొత్తగూడెం వారి పేరున ఏదేని జాతీయము చేయబడిన బ్యాంకు నుండి డిమాండు డ్రాఫ్టు రూపేణ జతపరచవలెను. పూర్తి వివరములకు మండల పరిషత్ కార్యాలయము, కొత్తగూడెం వారిని సంప్రదించగలరు.

సం/- మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్

జిల్లా కార్యాలయము :: భద్రాద్రి కొత్తగూడెం

టెండర్ నోటీస్

పి.డి.యస్.మూవ్‌మెంట్.5(1)/స్టేజ్-II టెండర్స్/2017-18 తేది: 18-08-2017

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందలి ప్రజా పంపిణీ పథకము క్రింద బియ్యం, గోధుమలు, పంచదార మొదలగు నిత్యావసర సరుకులు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముచే ఆదేశించబడిన మరి ఏ ఇతర నిత్యావసర వస్తువులైనను 01-09-2017 నుండి 31-03-2018 సంవత్సరమునకు గాను 2వ దశ రవాణా చేయుటకు క్రింద ఉదహరించిన మండల స్థాయి స్టాకు పాయింట్ నుండి నేరుగా చౌకదుకాణములకు మరియు మధ్యాహ్న భోజన బియ్యం స్టాకు పాయింటు నుండి పాఠశాలలకు రవాణా చేయుటకు సీల్డ్‌టెండర్లు కోరడమైనది.

క్ర. సం.	మండల స్థాయి గోదాము	ఈ క్రింద మండలంలోని అన్ని చౌక డిపోలకు	నిర్ణయించబడిన ధరావత్ రూ॥	సెక్యూరిటి డిపాజిట్	బ్యాంకు గ్యారెంటి	వాహన సామర్థ్యం	
						సొంతవి	అద్దె
1.	కొత్తగూడెం	కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి సుజాతనగర్ చుంచుపల్లి చండ్రుగొండ అన్నపురెడ్డిపల్లి జూలూరుపాడు	1,00,000/-	2,50,000/-	3,50,000	30MTs (3వాహనాలు)	30MTs (3వాహనాలు)

షరతులతో కూడిన టెండరు ఫారమును కార్యాలయము పనిచేయు వేళలందు తేది 28-08-2017 సాయంత్రం 4.00 గంటల వరకు రూ.5000/- డిమాండ్ డ్రాఫ్ట్ ఏదేని షెడ్యూల్డ్ / జాతీయ బ్యాంకుల నుండి డిస్ట్రిక్ మేనేజర్, టి.యస్.సి.యస్.సి.యల్., ఖమ్మం పేరున ఖమ్మంలో చెల్లుబాటు అగునట్లుగా ఇచ్చి పొందవచ్చును. సీలు వేసిన టెక్నికల్ మరియు ఫైనాన్షియల్ టెండర్లను వేరువేరు కవర్లలో ఉంచిన తదుపరి రెండు కవర్లను ఒక కవరుగా చేసి అదేరోజు సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా మేనేజర్ కార్యాలయము నందు వ్యక్తిగతముగా దాఖలు చేయవలెను.

సీలు వేసిన టెండర్లు తేది 29-08-2017 ఉదయం 11.30 గంటలకు జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయములో టెండరు కమిటీ మెంబర్లు మరియు టెండరుదారుల సమక్షమున తెరువబడును. వీలునుబట్టి సంప్రదింపులు కూడా అదేరోజు జరుపబడును.

జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్‌అఫిషియో - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం వారు ఏదేని టెండరు లేక మొత్తం టెండర్లు ఎట్టి కారణము లేకుండా మరియు నోటీసు ఇవ్వకుండా రద్దు పరుచుటకు సర్వాధికారాములు కలిగియున్నారు. జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్‌అఫిషియో - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం గారి తుది నిర్ణయమునకు టెండరుదారులు కట్టుబడి ఉండవలెను.

సం/- యమ్.రామ్‌కిషన్, జాయింట్ కలెక్టర్ మరియు ఎక్స్‌అఫిషియో - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పౌరసరఫరాల సంస్థ లి., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలుగు రాష్ట్రాల్లో ఎత్తైన పైలాన్



పాలేరు పాత కాలువ పునఃప్రారంభానికిగానూ జలాశయం వద్ద నిర్మించిన పైలాన్

కూసుమంచి, న్యూస్‌టుడే

నిజాం మీర్ ఉస్మాన్ అలీ కాలంలో తవ్విన 23.5 కిలోమీటర్ల పురాతన కాలువ ఇది. నవాబ్ అలీ జంగ్ బహదూర్ అనే ఇంజినీరు రూపొందించిన ఆకృతితో 1924లో పాలేరు కాలువ తవ్వారు. 14,500 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టుతో రూపొందిన కాలువకు మరో ఏడేళ్లల్లో వందేళ్లు నిండనున్నాయి. ఆనవాలు కోల్పోతున్న దీని మరమ్మతులకు ఇటీవల ప్రభుత్వం రూ.68కోట్లు మంజూరు చేసింది. ఈ ఆధునికీకరణ పనులు ఏకకాలంలో జరగడం ఒక రికార్డు. 19నెలల వ్యవధిలో పూర్తి చేయాల్సిన పనులను కేవలం ఐదు నెలల్లోపే పూర్తి చేయడం మరో మైలురాయి. ఇంకా చెప్పాలంటే.. గత ఎనిమిదేళ్ల క్రితం నుంచి రూ.4,444 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో చేస్తున్న నాగార్జునసాగర్ కాలువలు, కట్టడాల ఆధునికీకరణ పనుల్లో.. ఇదే వేగవంతంగా జరిగింది. ఇలా కొనసాగుతున్న రికార్డుల పరంపరలో.. ఈ పనుల ప్రారంభానికిగానూ నిర్మించిన పైలాన్ కూడా ఒక సరికొత్త రికార్డును సృష్టించనుంది. 23.5 కిలోమీటర్ల కాలువ పునర్నిర్మాణం పనుల ప్రారంభానికి కిలోమీటరుకు ఒక అడుగు చొప్పున 23.5 అడుగుల ఎత్తుతో నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తైన ఈ పైలాన్ రికార్డుల పుస్తకంలో స్థానం పొందనుంది.

విశ్రాంతి, వినోదం పొందేందుకు...

సుమారు 500గజాల స్థలాన్ని కేటాయించారు. సుమారు 30అడుగుల లోతైన స్థలంలో మట్టితో నింపి రహదారి ఎత్తుతో సమానంగా ఉండేలా చదును చేశారు. ఈ స్థలంలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఉద్యానవనంలో పర్యాటకులు కూర్చొని సేదదీరేలా బెంచీలను సైతం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లేదా రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా దీన్ని ప్రారంభించనున్నారు.



పైలాన్ చుట్టూ అభివృద్ధిపర్చిన ఉద్యానవనం



నర్సరీలో పెరుగుతున్న మొక్కల్లో కలుపుతీస్తున్న గిరిజనులు



పుల్ల అంట్లు కట్టిన మామిడి మొక్కలు

స్ఫూర్తి

గిరిజనం... నైపుణ్యం

లోక్యాతండా నర్సరీ... యువతకు ఉపాధి సిరి

ఈ ఏడాది 60లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

మామిడికి అంట్లు కట్టడంలో పేరుగాంచిన గిరిజనం

తెలుగు రాష్ట్రాల్లోని నర్సరీల్లో ఇక్కడి యువకులే

రెండు దశాబ్దాల క్రితం మామిడి మొక్కలకు అంట్లుకట్టడంలో ఓనమాలు నేర్చుకున్నప్పుడు వారి సంఖ్య పది.. ఇప్పుడు నైపుణ్యం సాధించిన వారి సంఖ్య వందల్లో ఉంది. వీరిద్వారా ఉపాధి పొందే వారి సంఖ్య వేలల్లో ఉంది. వీరంతా తెలుగు రాష్ట్రాల్లోని నర్సరీల్లో ఉపాధి పొందుతున్నారు. వారిలో కొంత మంది సొంతగా నర్సరీలను ప్రారంభించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. సంప్రదాయ పంటల సాగు భారంగా మారిన నేపథ్యంలో మామిడి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ ఏడాది ఏకంగా 60లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇదంతా కూసుమంచి మండలంలోని లోక్యాతండా గిరిజనులు విజయగాథ. రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తే.. ఆంధ్రప్రదేశ్ కడియం ఉద్యానానికి మించినదానిలా తయారు చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న వారిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

కూసుమంచి, న్యూస్‌టుడే

రెండు దశాబ్దాల క్రితం కూసుమంచికి చెందిన షకీల్ అహ్మద్ అనే రైతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఒక జిల్లాలో మామిడి మొక్కలకు అంట్లుకట్టే విధానాన్ని గమనించారు. ఆనుపానులు తెలుకున్నారు. తనకున్న క్షేత్రంలో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. లాభసాటిగా ఉండటంతో.. కొన్నేళ్లు కొనసాగించారు. ఈ క్రమంలో తన దగ్గర వ్యవసాయ పనులు చేస్తున్న లోక్యాతండా యువకులకు అక్కడికి తీసుకు వెళ్లి అంట్లు కట్టే విధానంలో తర్ఫీదు ఇప్పించారు. అప్పట్లో కొంత మందే నేర్చుకున్నారు. వారు తండావాసులందరికీ దీన్ని నేర్పించారు. ఇంతింతై అన్నట్లు చుట్టు పక్కలున్న కోక్యాతండా, కంసాలితండా, జగ్మల్‌తండా, కొత్తతండా, ధర్మాతండా, గంగబండతండా, బోటిమీదితండా, రావిచెట్టుతండా, లింగారంతండా, గన్యాతండాలకు చెందిన వందలాది మంది యువకులు పనుల్లో నైపుణ్యం సాధించారు. ఇప్పుడు సుమారు 1200 మందికి ఈ పని తెలుసు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా తదితర రాష్ట్రాల్లోని వందలాది నర్సరీల్లో పనులకు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. మూడు నెలల్లోనే ఏడాది సంపాదనతో తిరిగి వచ్చి ఇతర కూలీ పనులకు వెళ్తుంటారు.

నర్సరీల పెంపకం...

కొందరు యువ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే ఈ తరహా విధానం అమలు చేశారు. అలాంటి వారిప్పుడు 20 మందికి పైగా ఉన్నారు. ఇంతకు ముందు ఈ ప్రాంతంలో రెండు నుంచి ఐదులక్షల మొక్కల పెంపకం జరిగేది. నెమ్మదిగా ఆ సంఖ్య పెరిగి ఈ ఏడాది 60లక్షల మొక్కలు పెంచే స్థాయికి చేరుకుంది. నర్సరీలు ప్రారంభించిన మొదట్లో భూగర్భజలాలు అడుగంటి సరిగా నీరందేది కాదు. ఎండ తీవ్రత వల్ల మొక్కలు ఎండిపోయి నష్టపోయే పరిస్థితి ఉండేది. ఈ సారి వర్షాలు అనుకూలించడం, ఈ సంవత్సరమే ప్రారంభమైన భక్తరామదాసు ఎత్తిపోతల పథకంతో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో మొక్కల పెంపకం పెరిగింది.



కవర్లల్లో టెంకలు పెడుతున్న మహిళా కూలీలు

టెంకల సేకరణ

తండా యువకులు వేసవిలోనే లభించే మామిడి టెంకలను ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల నుంచి సేకరిస్తారు. పండ్ల రసాలు తీసిన వాటితోపాటు, ఆమ్‌చూర్ తీసిన టెంకలను లారీల్లో లక్షల సంఖ్యలో తీసుకు వస్తారు. ఒక ఎకరానికి లక్ష మొక్కలను పెంచవచ్చు. కానీ, 1.20 లక్షల చొప్పున టెంకల్ని సేకరిస్తారు. కొన్ని మొలకెత్తకున్నా.. అంట్లు సరిగ్గా రాకున్నా లక్ష మొక్కలు నిలబడతాయని అలా చేస్తారు. తెచ్చిన వాటి గ్రేడింగ్ చేసి ప్లాస్టిక్ కవర్లల్లో నాణ్యమైన మట్టిని నింపి ఒక్కో దాన్ని కూర్చుతారు. మొలక వచ్చినప్పటి నుంచి కనీసం రెండు నెలల పాటు కలుపు తొలగించి, ఎరువు వేసి పెంచుతారు.

అంట్ల పుల్లల సేకరణ

పెంచిన మొక్కలను నాణ్యమైన పుల్లలతో అంట్లు కట్టాలి. దీన్నే గ్రాఫ్టింగ్ అంటారు. తెలుగు రాష్ట్రాల్లోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు వెళ్లి నాణ్యమైన మామిడిచెట్ల నుంచి అంట్లపుల్లను కొనుగోలు చేస్తారు. ప్రధానంగా బంగినపల్లి, హిమాయత్, తోతాపరి, ఆల్ఫాన్స్, రసాలు తదితర పండ్ల మొక్కలతోపాటు ఊరగాయ చెట్ల పుల్లలను సేకరిస్తారు.

వందలాది మందికి ఉపాధి..

లోక్యాతండాలో నర్సరీల పెంపకం ద్వారా వందలాది మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. టెంకల విభజన పనులు మొదలు.. మట్టి సేకరణ, ప్యాకెట్లల్లో మట్టి నింపడం, నారు మొక్కలను విభజించడం, కలుపు మొక్కల తొలగింపు, ఎరువు వేయడం, పురుగు మందు పిచికారి, అంట్లు కట్టడం, నీరందించడం లాంటి పనులు నర్సరీల్లో ఉంటాయి. ఈ ఏడాది 35 నర్సరీల్లో 60 లక్షలకు పైగా మొక్కలు పెరుగుతుండటంతో సుమారు వెయ్యి మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. లోక్యాతండాతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు సైతం ఈ పనులు చేస్తున్నారు.

ప్రతికూలతలూ ఉన్నాయి

అన్నీ అనుకూలిస్తే అంటుగట్టిన మొక్కల విక్రయం అత్యంత లాభదాయకం. కొన్ని ప్రతికూల పరిస్థితులు యువరైతులను కుంగదీస్తున్నాయి. ముఖ్యంగా వర్షాలు లేక, భూగర్భజలాలు అందక మొక్కలు ఎండిపోవడం, డిమాండ్ లేక అరకొర ధర లభించడం, నర్సరీల నిర్వాహకులు మొక్కలను కొనుగోలు చేసి సకాలంలో డబ్బు చెల్లించకపోవడం లాంటి సమస్యలతో ఒక్కోసారి నష్టపోతున్నారు.

ప్రభుత్వం కొనుగోలు చేయాలి

వడ్తియా రాంచంద్రు, నర్సరీ యజమాని, లోక్యాతండా



ఇక్కడ అంటుకట్టి లక్షల సంఖ్యలో మొక్కలను ఉత్పత్తి చేస్తున్నాం. వాటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తే బాగుంటుంది. నర్సరీల పెంపకం చేపడుతున్న వారికి రుణ సౌకర్యం కల్పించాలి. రైతులందరికీ రాయితీతో పాలీహౌస్‌ల నిర్మాణం చేపట్టాలి. గ్రాఫ్టింగ్‌లో నైపుణ్యం ఉన్న యువతను ప్రోత్సహించాలి.

అంట్లుకట్టే విధానం

టెంక మెలకెత్తిన మూడు నెలల తరువాత పుల్లలతో అంటు కడతారు. టెంక నుంచి వచ్చిన మొక్క ఏ రకానిదైప్పటికీ.. అంట్లు కట్టే పుల్ల ద్వారా వచ్చే కాండమే పెరిగి అదే చెట్టుగా విస్తరిస్తుంది. అదే రకం ఫలాల్ని అందిస్తుంది. మొక్క కాండాన్ని, పుల్లను ఏటవాలుగా కోసి వాటిని పాలిథిన్ కవర్‌తో కలిపి ఉంచుతారు. కొన్నాళ్లకు రెండు కాండాలు అంట్లుగా మారి పుల్ల చిగురిస్తుంది. వాటిని నాలుగు నుంచి ఐదు నెలల వరకు పెంచి విక్రయిస్తారు.



మొక్కలకు అంట్లుకడుతున్న తండా యువకులు

కదిలే విజ్ఞాన గనికి.. అత్యుత్తమ అవార్డు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా రామారావు

చదివిన బడిలోనే చక్కటి గుర్తింపు



ఏన్కూరు, న్యూస్‌టుడే

ఆదర్శం

ఆయనో ఉపాధ్యాయుడు.. ఎక్కడికెళ్లినా బోధనలో తన మార్కును చూపుతారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనో కదిలే విజ్ఞాన గని. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజ్ఞాన ప్రదర్శనలిచ్చే స్థాయిగి ఎదిగేలా చేసిన ఆదర్శ గురువు. అంతుబట్టని విజ్ఞాన శాస్త్ర పాఠాలను.. ప్రయోగాత్మకంగా బోధించడం ఆయన విలక్షణత. ఆయనే ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పొట్ట రామారావు. సొంత ఖర్చులతో సామాన్య ప్రయోగశాల ఏర్పాటు చేసుకున్న ఉదార శీలి. ఆయన కృషికి ఫలితంగా జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పలుమార్లు వరించగా.. ఇప్పుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు వరించింది. వచ్చే నెల 5న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

ఏన్కూరుకు చెందిన పొట్టా రామారావు చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి స్వశక్తితో ఎదిగారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏన్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కొత్తగూడెం ప్రభుత్వ కళాశాలలో చదివి బీఎస్సీ పూర్తిచేశారు. 1991లో బీఎడ్ పూర్తి చేసి ఏన్కూరు ఉషోదయా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆ వృత్తితోపాటు ఇంటివద్ద ట్యూషన్లు చెబుతూ డీఎస్సీ పరీక్షకు సిద్ధమయ్యారు. 1996లో డీఎస్సీలో ఉత్తీర్ణత పొంది జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 2002లో స్కూల్ అసిస్టెంట్‌గా అదే మండలం పాపకొల్లులో, జూలూరుపాడు ఉన్నత పాఠశాలల్లో పనిచేశారు. 2009లో తాను ఉన్నత విద్యను చదివిన ఏన్కూరు ఉన్నత పాఠశాలకే వచ్చారు.

ఎక్కడ పనిచేసినా.. 'ప్రయోగాలే'

చిన్ననాటి నుంచి కష్టపడి చదివి స్వశక్తితో ఎదిగిన రామారావు.. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిననాటి నుంచి గ్రామీణ పిల్లలకు వినూత్న బోధన అందించాలని తపించారు. తరగతి గదిలో పాఠాలే కాదు.. ప్రయోగశాలను ఉపయోగించేవారు. పాపకొల్లులో పనిచేస్తున్న రోజుల్లో అక్కడ సరైన ప్రయోగశాల, పరికరాలు లేకపోవడంతో సొంత ఖర్చులతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. జూలూరుపాడులోనూ ఓ గదిని ప్రయోగశాలకు కేటాయించుకుని.. మరిన్ని వస్తువులు, పరికరాలు, రసాయనాలు సమకూర్చుకున్నారు. ఏన్కూరుకు బదిలీ అయ్యాక తనతో పాటు ఆ పరికరాలు వెంట తెచ్చుకుని ఇక్కడి గదిలో అన్ని హంగులతో ప్రయోగశాలను సిద్ధం చేశాడు. జూలూరుపాడు పిల్లలను జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపియ్యేలా.. ఏన్కూరుకు వచ్చాక ఇక్కడి విద్యార్థులు దక్షిణ భారత, జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజ్ఞాన ప్రదర్శనలకు హాజరై ప్రతిచూపేలా ప్రోత్సహించారు.



సొంతంగా తయారు చేసుకున్న ప్రయోగశాలలో బోధిస్తున్న రామారావు

ప్రశంసలే తార్కాణం

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులను విజ్ఞాన ప్రదర్శనల్లో తీర్చిదిద్దిన రామారావు సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పలుమార్లు సత్కరించింది. 2012లో మధిర డివిజన్‌లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గత ప్రభుత్వ చీఫ్‌విప్ మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదగా సత్కారం అందుకున్నారు. జిల్లాస్థాయిలో నాటి మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్రస్థాయిలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రవీందర్ చేతులు మీదుగా సన్మానాలు పొందారు. తాజాగా ఈ ఏడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు అభినందనలు తెలిపారు.

రోడ్లకు.. తూట్లే!



'తారు రోడ్డుపై ట్రాక్టర్లను దమ్ము చక్రాలతో తిప్పవద్దని రహదారులు, భవనాల శాఖాధికారులు ఎంత మొత్తకున్నా గ్రామీణ ప్రాంతాల్లో చెవిటివాని ముందు శంఖం ఊదినట్లే ఉంది. అంతా కంఠశోషగానే మిగులుతోంది మినహా గ్రామీణ ప్రాంతాల్లో పలువురు పాటించడంలేదు. దీంతో ఏళ్ల తరబడి మన్నాల్సిన తారు రోడ్లు నాలుగైదేళ్లకే మట్టికొట్టుకు పోతున్నాయి. అశ్వారావుపేట మండలం నందిపాడు సమీపంలో ఓ ట్రాక్టర్ ఫుల్ వీల్స్‌తో భద్రాచలం మార్గంలో ఎలా వెళుతుందో చూడండి. ఉన్నతాధికారులు ఇలాంటి వాటిని నిరోధించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- అశ్వారావుపేట, న్యూస్‌టుడే

బోధనే 'ఊపిరి'

ఔరా..!

ఇతని పేరు రాజగోపాల్. ఖమ్మంలోని కవిత డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అధ్యాపకుడు. ఈ అధ్యాపకుడు కండరాల, నరాల వ్యాధితో బాధపడుతున్నారు. కనీసం నడవలేని పరిస్థితి. కానీ, విద్యార్థులకు పాఠాలు చెప్పాలనే తపన. ఈ ఆసక్తితో.. ఎలాగైనా కళాశాలకు వెళ్లి విద్యార్థులకు బోధించాలని యోచించారు. ఈ విషయమై బెంగళూరులోని తన స్నేహితునితో చర్చించారు. అక్కడ నుంచి బ్యాటరీతో నడిచే ఓ కుర్చీవాహనాన్ని తెప్పించుకున్నారు. దీని విలువ సుమారు రూ.1.90లక్షలు. ఈ కుర్చీ వాహనంపై కూర్చొని రోజూ ద్వారకనగర్ నుంచి కవిత డిగ్రీ కళాశాలకు వస్తుంటారు. ఈ దృశ్యాన్ని 'ఈనాడు' ఛాయాగ్రాహకంలో బంధించింది.

చిత్రం: కె.శ్రీనివాస్





పరవళ్లు తొక్కిన ప్రవాహ 'రథం'

మణుగూరులోని రాయిగూడెం వద్దనున్న జలపాతం జోరు వర్షాలకు పరవళ్లు తొక్కుతోంది. గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో స్థానిక జలపాతం పరవళ్లు తొక్కుతూ సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. రహదారి పక్కనున్న స్థానిక జలపాతాన్ని ఆమార్గంలో రాకపోకలు సాగించే వారు ఉత్సాహంగా చూస్తున్నారు.

- మణుగూరు, న్యూస్‌టుడే



బదిలీ కార్మికులకు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

టేకులపల్లి(ఇల్లెందు పట్టణం), న్యూస్‌టుడే: సింగరేణి పరిధిలోని 665బదిలీ కార్మికుల ఉద్యోగాలను అర్హులైన పురుష గిరిజన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోయగూడెం ఉపరితలగని పర్యవేక్షణ అధికారి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలనుగానూ పదో తరగతి ఉత్తీర్ణులై 18-45సంవత్సరాల లోపు వయస్సు గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు సెప్టెంబరు 2వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే కోయగూడెం ఉపరితలగని పర్యవేక్షణ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఉద్యోగాల ఎంపిక రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

జేకే-5 ఉపరితలగని నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి



కలెక్టర్‌కు సమస్యను తెలుపుతున్న ఐకాస నాయకులు

ఇల్లెందు పట్టణం,(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి జేకే-5 ఉపరితలగని నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని తెలంగాణ ఐకాస జిల్లా ఛైర్మన్ మల్లెల రామనాథం పేర్కొన్నారు. ఇల్లెందు జేకే-5ఉపరితల గని నిర్వాసితులు గత 5రోజుల నుంచి కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలు నిర్వహించి 5రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో శనివారం ఐకాస నాయకుడు రామనాథం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కలిసి సమస్యలు వివరించారు. గత 9సంవత్సరాలుగా నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీంతో స్పందించిన కలెక్టర్ తానే స్వయంగా సమస్య పరిష్కరిస్తామని తెలపడంతో నిర్వాసితులు ఆందోళన విరమించారు. టీఐకాస నియోజక ఛైర్మన్ భూక్యా రవినాయక్, దిలీప్‌కుమార్, భరత్ పాల్గొన్నారు.

తోటి కార్మికుల వితరణ

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఓ కార్మికుడు మృతిచెందగా ఆయన కుటుంబానికి తోటి కార్మికులు శనివారం వితరణను అందించారు. పీవీకే-5 గనిలో పని చేస్తున్న బోది రామకృష్ణ క్యాన్సర్‌తో ఈ నెల 10న మృతి చెందాడు. ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి కార్మికులు రూ.లక్ష నగదును అందించారు. గని మేనేజర్ శ్రీనాథ్ శనివారం గని ఆవరణలో ఏర్పాటైన కార్యక్రమంలో రామకృష్ణ కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మనోజ్‌కుమార్, పిట్ ఇంజినీర్ రాజబాబు, గుర్తింపు సంఘం నాయకులు చందర్, రాజయ్య, రాజయ్య, హబీబుద్దీన్, ఏఐటీయూసీ నాయకులు వీరాస్వామి, సాంబమూర్తి, హెచ్ఎంఎస్ నాయకులు జయరాం, గంగాధర్, సీఐటీయూ నాయకులు విజయగిరిశ్రీను, రత్నం, ఐఎన్‌టీయూసీ నుంచి రమణయ్య, శ్రీరామ్, సంక్షేమాధికారి అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వితరణను అందిస్తున్న అధికారులు

పోరాట ఫలితమే వేతన పెంపు: ఏఐటీయూసీ

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: ఏఐటీయూసీ ఇతర సంఘాలతో కలిసి చేపట్టిన పలు పోరాటాల ఫలితంగానే ఒప్పంద కార్మికులకు వేతన పెంపుదల ఉత్తర్వులు అమలయ్యాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ అన్నారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశం శేషగిరిభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకోవడం జరుగుతుందన్నారు. వేతన పెంపుదల మాత్రమే కాకుండా బోనస్, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల హర్షం

సింగరేణిలో ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను పెంపుదల చేస్తూ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయడం పట్ల సింగరేణి ఒప్పంద కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సాయిబాబు, బి.మధు, ఉపాధ్యక్షుడు ఎర్రగాని కృష్ణయ్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ కొంత కాలంగా సీఐటీయూ చేస్తున్న పలు దశల ఆందోళనలకు యాజమాన్యం స్పందించిందన్నారు. జనవరి నెల నుంచి వేతనాలను అమలు చేయడం వల్ల ఒప్పంద కార్మికులకు పాత వేతనాల పెంపుదలకు సంబంధించిన మొత్తం రానుందన్నారు. వేతనాల విషయంలో స్పందించినట్లుగానే బోనస్, కోలిండియా వేతనాలు, కార్మిక చట్టాల అమలు అంశాలపై కూడా స్పందించాల్సిందిగా వారు యాజమాన్యాన్ని కోరారు.

పెంచిన వేతనాలను అమలు చేయాలని వినతి

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం శనివారం సివిల్ ఈఈ అశోక్‌కు వినతిపత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి నెలా 7వ తేదీ లోగా వేతనాలను చెల్లించాలని కోరారు. సకాలంలో వేతనాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నందున యాజమాన్యం మొదటి వారంలోనే వేతనాలను ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో సూరం అయిలయ్య, నిర్మల, భాస్కర్, నగేశ్, అంకుష్, రాములు, సరోజ, లక్ష్మి, నవీన్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో బొగ్గు ఉత్పత్తి అంతరాయం

మణుగూరు, న్యూస్‌టుడే: సింగరేణిలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటకం కలిగింది. శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షం కారణంగా సుమారు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందని సింగరేణి డైరెక్టరు ఆపరేషన్ చంద్రశేఖర్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లో సుమారు 13 వేల టన్నుల బొగ్గుఉత్పత్తికి ఆటంకం కలిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్తగూడెంలో అత్యధికంగా 7 వేల టన్నుల బొగ్గుకు ఆటంకం ఏర్పడింది. మణుగూరులో 4 వేలు, ఇల్లెందులో 2 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రెండురోజులుగా భారీ వర్షం కాకుండా చినుకులు పడటంతో ఉపరితల గనుల్లో ఉత్పత్తికి పెద్దగా ఆటంకం కలగలేదని డైరెక్టరు చంద్రశేఖర్ చెప్పారు.

ఛార్జిషీట్ దాఖలులో జాగ్రత్తలు పాటించాలి: సీపీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: వరకట్నం వేధింపుల కేసులో నిందితులకు న్యాయం జరగాలంటే ఛార్జిషీట్ దాఖలు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని ఖమ్మం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. శనివారం స్పెషల్‌బ్రాంచి కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో సెక్షన్ 498(ఎ), డీవీ యాక్టు, ఇమోరల్ ట్రాఫిక్(ప్రివెంక్షన్) యాక్టుపై న్యాయస్థానాలు తాజాగా వెలువరించిన తీర్పులను అనుసరించి కేసుల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోలీసు అధికారులు, పబ్లిక్ ప్యాసికూటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడారు. మహిళలు వరకట్న వేధింపులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేసుల విచారణ సమయంలో పోలీసు అధికారులు తగిన నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. ఛార్జిషీట్ దాఖలు ప్రక్రియ ప్రాధాన్యతను గుర్తుచేశారు. వాస్తవాలను పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వృత్తినైపుణ్యతను పెంపొందించుకోవడం వల్ల విచారణ సులువుగా చేపట్టవచ్చని.. నిందితులకు శిక్షపడేలా కేసులు నమోదు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. సీనియర్ ఏపీపీ వాణి మాట్లాడుతూ విచారణ సమయంలో మూలాలను రాబట్టగలిగి సాక్ష్యాలతో రుజువు చేయగలిగితే కష్టసాధ్యమైన కేసుల్లో కూడా నిందితులకు శిక్షపడుతుందని అన్నారు. అపుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీలు సంతోషి, పుష్పలత, నర్సయ్య, నాగలక్ష్మి, అశోక్‌కుమార్, ప్రేమలత, శ్రీనివాసరావు, జగన్‌మోహన్‌రావు, సుధాకర్‌రావు, పురుషోత్తం, పలువురు సీఐలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ నాగమణి

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ షాట్‌పుట్ పోటీలకు పాల్వంచ న్యూఇందిరా ప్రియదర్శిని పాఠశాల విద్యార్థి కార్తీక్ ఎంపికయ్యాడు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్తీక్‌ను కేఎల్ఆర్ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి, వ్యాయమ ఉపాధ్యాయుడు సతీశ్ అభినందించారు. ఇటీవల హైదరాబాద్ జీఎంసీ బాలయోగి మైదానంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ షాట్‌పుట్ పోటీల్లో అండర్-14 విభాగంలో కార్తీక్ ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంతో శనివారం జాతీయ స్థాయికి ఎంపిక పత్రం అందినట్లు పేర్కొన్నారు.

ఆయిల్‌పాం రైతుకు రూ. 3.85 కోట్లు విడుదల

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఆయిల్‌పాం రైతులకు ఈనెల 7 నుంచి 13 వరకూ రూ. 3,85,33,527 విడుదలయ్యాయని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ప్రాంతీయ మేనేజర్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 737మంది రైతులకు చెందిన 5431 టన్నులు గత వారం వచ్చాయని, వాటికి సంబంధించిన సొమ్ములు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

భద్రాచలం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన భక్తులు రామారావు కుటుంబ సభ్యులతో వచ్చి శనివారం భద్రాచలం రామాలయాన్ని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామివారిని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు. అన్నదానం నిమిత్తం రూ.1,01,116 విరాళాన్ని ఈవో ప్రభాకర శ్రీనివాస్ చేతుల మీదుగా స్వామివారికి సమర్పించారు. వీరికి ఆలయం తరపున తీర్థ ప్రసాదాలను అందించారు.

నేటి బాలలే..రేపటి శాస్త్రవేత్తలు

పాల్వంచ(సాంస్కృతికం), న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని కొత్తగూడెం జాతీయ బాలోత్సవ కన్వీనర్ డా.రమేశ్‌బాబు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ అన్వేషిక ప్రయోగ నైపుణ్య పరీక్షను జిల్లా ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జరిపారు. దీనికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రయోగాలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగరాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, శివ రామకృష్ణ, గణపతి, సుధ, సరస్వతి, ఖాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలోత్సవ్ కన్వీనర్ రమేశ్‌బాబు

అనేక ఉద్యమాలతో తెలంగాణ సాధించుకున్నాం

రాష్ట్ర బెవరేజస్ ఛైర్మన్ దేవీప్రసాద్


భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రజల ఉద్యమాల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలంగాణ రాష్ట్ర బెవరేజస్ ఛైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. శనివారం రాష్ట్ర టీఎన్‌జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, టీఎన్‌జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేంద్రలతో కలిసి భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద గల చిత్రకూట మండపంలో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఓ హోటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెరాస ప్రభుత్వం అన్ని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టిందని అన్నారు. భద్రాద్రిలోని ఆలయాన్ని దేశంలోనే అద్భుత ఆలయంగా తీర్చిదిద్దే పనులను త్వరలో ప్రారంభించబోతోందని అన్నారు. రాష్ట్ర విభజనలో కేంద్ర ప్రభుత్వం భద్రాచలంలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం బాధాకరమైన విషయమని అన్నారు. కొందరు విమర్శకులు ప్రభుత్వాన్ని కించపరిచేలా మాట్లాడుతున్నారని, అభివృద్ధిని చూసి మాట్లాడాలని అన్నారు. రాష్ట్ర విభజనలో ఆంధ్రాలో కలిసిన తెలంగాణ ఉద్యోగులను తెలంగాణకు తీసుకొచ్చామని.. ఇంకా ఎవరైనా ఉంటే వారిని తెలంగాణకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. సెప్టెంబరు 1న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో భద్రాచలం టీఎన్‌జీవో అధ్యక్షుడు చల్లగుల్ల నాగేశ్వరరావు, కార్యదర్శి నరసింహారావు, ట్రెజరర్ బాలకృష్ణ, నాగభూషణం ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దేవిప్రసాద్

దోమదే పైచేయి..

అవగాహనే మందోయి..



2016లో అగ్రస్థానం.. 2017లో ఇదే రికార్డు...

అభివృద్ధిలో కాదు.. 'డెంగీ' కేసుల నమోదులో రాష్ట్ర స్థాయిలో పూర్వ ఖమ్మం నెలకొల్పిన రికార్డు ఇది?! కనీసం మూడు వారాలైనా బతకని కీటకం.. మనిషి జీవితాన్నే సవాల్ చేస్తోంది. గట్టిగా గాలి వీస్తేనే తట్టుకోలేని మశకం.. మనుషుల జీవితాన్నే గాల్లో కలిసేలా చేస్తోంది. కాలంతో పనిలేకుండా వ్యాప్తి చెందుతున్న దోమ ప్రాంతంతో నిమిత్తం లేకుండా పెద్ద యుద్ధమే చేయాల్సిన పరిస్థితి తుల్ని సృష్టించింది. దోమ పుట్టకుండా చూసినప్పుడే దాని నుంచి విముక్తిని పొందగలమన్న నిజాన్ని ఇప్పుడైనా గుర్తిద్దాం.

మలేరియా వ్యాప్తిని నివారించడమే లక్ష్యంగా ప్రపంచ దోమల నివారణ దినాన్ని ప్రకటించారు. ఇప్పుడు మలేరియా కన్నా.. అతి ఖరీదైన జ్వరంగా డెంగీ ప్రబలుతోంది. ప్రాణాంతకంగానూ మారుతోంది. నాలుగు రోజులకు మించి ఇళ్లల్లో నిల్వ చేసే నీళ్లల్లో, చీకటి ప్రాంతాల్లోని నిల్వ చేసిన వస్తువుల నీడల్లో పట్టుకొస్తున్న ఎడిస్ ఈజిప్టీ దోమే దీనంతటికీ కారణం. ఇది సృష్టించిన కలకలమే 2016లో ప్రబలిన డెంగీ. సాక్షాత్తూ ఆరోగ్య శాఖా మంత్రి డా.లక్ష్మారెడ్డి జిల్లా పర్యటనకు రావాల్సిన పరిస్థితి

డెంగీ కేసులు	రూ.30,000–రూ.1,00,000
2016లో.. 1216 2017లో.. 214 (ఇప్పటి వరకు)	డెంగీ జ్వరం ముదిరితే పూర్తిగా నయం అయ్యేందుకు వెచ్చిస్తున్న సగటు వైద్య ఖర్చు.

ఈ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తత అవసరం..

బుచ్చిరెడ్డిపాలెం, చింతగుర్తి, చిరుమర్రి, కామేపల్లి, మద్దులపల్లి, నాగులవంచ, మంగ్యాతండా, రామన్న పేట, ఖమ్మం నగరం, మాటూరు పేట.

చిన్న దోమ వల్ల ఖర్చెంతో తెలుసా?

- ☛ ఉభయ జిల్లాల్లో దోమల నివారణ కోసం ప్రతినెలా చేస్తున్న ఖర్చు అక్షరాలా రూ.1.20 కోట్లు.
- ☛ జులై-సెప్టెంబర్ మాసాల్లో ఈ ఖర్చు రూ.1.70 కోట్లకు చేరుతుందని వ్యాపార వర్గాల అంచనా.
- ☛ సీజన్‌లో జ్వరాల కారణంగా ఆసుపత్రులకు బాధితులు ప్రతినెలా వెచ్చిస్తున్న ఖర్చు: రూ.4 కోట్లు

– న్యూస్‌టుడే, ఖమ్మం సారథినగర్

ముందు జాగ్రత్తలే ముఖ్యం

★ మలేరియాకు కారణమయ్యే ఎనాపిలిస్ దోమ నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడమే ముందస్తు నివారణకు మార్గం. ప్రభుత్వం కూడా ఈ జ్వరాల ఇప్పుడు కొత్త ఔషధాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య ఖర్చును తగ్గించింది.

★ ఎడిస్ ఈజిప్టీ దోమ కుట్టడం వల్ల ద్వారా డెంగీ, గన్యాలు ప్రబలుతాయి. ఇంట్లో శుభ్రమైన నీటిలోనే పడుతుంది కాబట్టి ప్రతి కుటుంబం ఈ దిశగా జాగ్రత్తలు పాటించాలి. నీటి నిల్వ చేసుకునే డబ్బాలను ఖాళీ చేయడమే ప్రతి శుక్రవారం డ్రైడే ఉద్దేశం. తొట్లు, కూలర్లు, ఖాళీ కొబ్బరిబొండాంలు, టైర్లు, సీసాల్లో, అవీ చీకటి కమ్మిన ప్రాంతాల్లో ఈ దోమలు వృద్ధి చెందుతాయి. కాలంతో పనిలేకుండా.. ఇళ్లల్లో అజాగ్రత్తల కారణంగా వ్యాపించే ప్రాణాంత దోమ ఇది. మనుషులపైనే దాడిచేస్తుంది.

★ ప్రభుత్వం పరంగా చూస్తే.. పనికిరాని గుంతలు, లోతట్టు ప్రదేశాలను పూడ్చివేయించాలి. తరచూ మురుగుకాల్వలను పూడికతీయించి బ్లీచింగ్ చల్లించాలి. మరుగుదొడ్ల గాలిగొట్టాలకు మెష్ కట్టించేలా ప్రజా చైతన్యం తేవాలి. అన్ని రకాల నీటి నిల్వల్లో వారానికి ఒకసారి దోమల లార్వా నివారణ మందులు చల్లించాలి.

★ వారానికి ఒకసారి సాయంత్రం సమయంలో పొగ యంత్రం సాయంతో ఫాగింగ్ చేయించాలి.

★ చెరువులు, బావులు, ప్రవాహం నిలిచిన కాలువలు, పెద్దపెద్ద నీటి మడుగుల్లో గంబూషియా చేప పిల్లలను వదలాలి. తూటుకాడ, గుర్రపుడెక్క వంటి వాటిని తొలగించాలి.

★ ఇంటి ఆవరణల్లో పనికిరాని వస్తువులు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, పాత సామగ్రిలో నీళ్ల నిల్వ లేకుండా అవగాహన కలిగించాలి. డెంగీ ప్రబలేందుకు ఈ నిర్లక్ష్యమే కారణమని చాటాలి.

★ మలేరియా, డెంగీ, ఫైలేరియా, గన్యా వంటి లక్షణాలు కన్పించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించేలా ప్రజల్లో నమ్మకం కలిగించాలి. ఆ స్థాయిలో అక్కడ సౌకర్యాలు, ఔషధాలు అభివృద్ధి చేయాలి.

★ చలిజ్వరం వచ్చినా, అనుకోకుండా శరీరంలో నొప్పులు మొదలైనా వెంటనే వైద్యులను సంప్రదించేలా అవగాహన పెంచాలి.

★ పంచాయతీలో అందుబాటులో ఉన్న ఫ్లిట్‌పంప్, ఫాగింగ్ మిషన్, నాప్సాక్ స్ప్రేయర్లను పూర్తిస్థాయిలో ఉపయోగించాలి.

మన్యంలో వణికిపోతోందిలా..

సంవత్సరం	రక్తపరీక్షలు	మలేరియా	డెంగీ	గన్యా
2011	423040	3171	52	0
2012	425513	1153	114	19
2013	400285	1697	57	07
2014	467319	2990	245	16
2015	399359	1822	439	54
2016	293865	1081	144	0
2017	146662	441	21	0

(ఆగస్టు 17 వరకు)

మైదాన ప్రాంతం ఖమ్మం జిల్లాలో జ్వరాలు.. కారణాలు ఇలా

జ్వరం	2016	2017	కారణం	దోమల సంతతికి కారణాలు..
మలేరియా	16	30	ఎనాపిలిస్	మురుగు, చల్లని ప్రదేశాలు
గన్యా	15	-	ఎడిస్ ఈజిప్టి	వాడే నీటి నిల్వలు, ఖాళీ కొబ్బరిబొండాంలు
బోదకాలు	2886	49	క్యూలెక్స్, మాన్సోనినా	మురుగు, పొదలు, చెత్తాచెదారాల్లో
డెంగీ	1216	214	ఎడిస్ ఈజిప్టి	వాడే నీటి నిల్వలు, ఖాళీ కొబ్బరిబొండాంలు


☛ అర్మిజరిస్: సెప్టిక్ ట్యాంక్‌లు, పారిశ్రామిక వ్యర్థాల్లో పెరిగే ఈ దోమ అధికంగా రక్తం పీల్చడం వల్ల అనారోగ్యం పాలవుతారు

మన్యంలో.. మశక శకం


2030 నాటికి మలేరియా అంతానికి కేంద్రం పంతం
అవగాహన పెంపుతోనే లక్ష్యం సాధ్యం

భద్రాచలం, న్యూస్‌టుడే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మన్యం ప్రాంతంలో ఏటా మలేరియా కేసుల నమోదు జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత్‌లో దోమలు లేకుండా చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని మన్యంలో ప్రణాళికాబద్ధంగా అమలు చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. 2027 కల్లా దోమలను అంతం చేయ గలిగితే.. దోమలు లేని దేశంగా గుర్తింపు పొందే వీలుంది. అంటే, వరుసగా మూడేళ్ల పాటు దోమ కాటు కేసులు నమోదు కాకుండా చూడాలన్నమాట. ఇది జరగాలంటే ఊరూ వాడా అవగాహన పెరగాలి. ప్రత్యేక యంత్రాంగం కావాలి. అన్ని శాఖల సహకారం, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సమాఖ్యల సేవలను ఉపయోగించుకోవాలి. దోమలను అంతం చేస్తేనే ప్రజలకు ఆరోగ్యం, ప్రభుత్వాలపై వైద్య భారం తగ్గుతాయి. ఇకనైనా కాకిలెక్కలు కట్టిపెట్టాలి. దీంతో పాటు ముఖ్యంగా మన్యం ప్రజల్ని వేధిస్తున్న పౌష్టికాహార లోపం సమస్యను అధిగమించాలి.



దోమల సంహారానికి ప్రయోగించే గంబూషియా చేప పిల్లలు



ఈ లోపం వల్లే తలెత్తే ఎనీమియా వంటి సమస్యలతో సతమతం అయ్యే వారు దోమలు కుట్టగానే త్వరగా జ్వరాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంతో. . తెరలను తప్పనిసరిగా ఉపయోగించేలా చూడాలి.

దోమకాటుకు 'తెర' పడాలంటే..

★ **జనాభా:** రాష్ట్రంలోని అతిపెద్దదైన జిల్లాలో మన్యం జనాభా 10 లక్షలకు చేరువైంది.

★ **2016లో:** మన్యంలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అందించిన దోమ తెరలు కేవలం 51,000.

★ **2017లో:** ఈ ఏడాది సీజన్‌లో పంచేందుకు 2,00,00 దోమ తెరలు కావాలి.

★ **అవగాహన:** తెరలను ఇంట్లో వాడకుండా చేపల వేటకు తీసుకెళ్తున్న మన్యం ప్రజల్లో అవగాహన కల్పిస్తేనే లాభం. ప్రత్యేక లేపనాలు పూసి తయారు చేసే ఈ తెరలను పది సార్లు ఉతికినా శక్తి తగ్గదు. చేపల వేట కోసం వాడడం వల్ల ప్రవాహ వేగానికి లేపన శక్తి సన్నగిల్లిపోతుంది.

★ 23 మండలాల్లో 719 గ్రామాలకు మలేరియా కష్టాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిధుల లేమితో వేతనాలు చెల్లించలేని స్థితిలో ఉన్న ఐటీడీఏ నుంచి మలేరియా విభాగం అప్పులు చేసి దోమల మందును పిచికారీ చేస్తోందంటే పరిస్థితి ఏమిటో గుర్తించవచ్చు. ఏటా రూ.అరకోటికి పైగా నిధులు అవసరం కాగా.. ప్రత్యేకంగా పైసా విదిల్చే పరిస్థితి లేదు.

★ మొత్తం 719 గ్రామాలలో త్వరలో రెండో విడతగా దోమల సంహార మందు పిచికారీ చేయనున్నారు.

ప్రైవేటు సంస్థల సహకారంతో చర్యలు

డా.సింగరాజు, అడిషనల్ డీఎంహెచ్‌వో, భద్రాద్రి కొత్తగూడెం



దోమలపై యుద్ధం చేసేందుకు భద్రాద్రి జిల్లాలో ఉన్న ప్రైవేటు సంస్థల సాయాన్ని అడిగాం. వారు స్పందిస్తే ఏడాదికి 2 కేసులు నమోదైన గ్రామాలలో కూడా దోమల మందును పిచికారీ చేయొచ్చు. గంబూషియా చేపపిల్లలను పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. రెండో విడత గ్రామాల్లో దోమల మందు పిచికారీని త్వరలో ప్రారంభిస్తాం. క్షేత్రస్థాయిలో ఆశా కిట్‌లను సద్వినియోగం జరిగేలా చూస్తున్నాం.

అన్నివిధాలా నివారణకు చర్యలు

- రాంబాబు, మలేరియా అధికారి, ఖమ్మం

ఒక్కో లార్వా 120 నుంచి 150 దోమలను వ్యాప్తికి కారణమవుతుంది. లార్వా నిర్మూలనపైనే ప్రధానంగా దృష్టి సారించాం. డెంగీ ప్రభావిత 14 గ్రామాలను గుర్తించి ఐఆర్‌ఎస్ పిచికారీ చేయించాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జ్వర పీడిత గ్రామాలను పరిశీలించి.. ర్యాపిడ్ ఫివర్ సర్వే చేయిస్తున్నాం. ఇప్పటికే ఫైలేరియా నమోదైన 8 గ్రామాల్లో 500 మంది చొప్పున రక్తనమూనాలు సేకరించాం. డ్రేడే నిర్వహిస్తున్నాం. వారానికి రెండు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక పారిశుధ్య బృందాలతో రక్త నమూనాలు సేకరించడం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్య పరచడం, గంబూషియా చేపలు, ఆయిల్‌బాల్స్ వేయించడం చేస్తున్నాం.

నగరంలో నటి పూజాహెగ్డే సందడి

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని స్టేషన్‌రోడ్‌లో ఓ చరవాణి కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన డీజే ఫేం, ప్రముఖ నటి పూజా హెగ్డే సందడి చేశారు. శనివారం ఓ కంపెనీకి చెందిన చరవాణి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. అనంతరం ప్రేక్షకులకు అభివాదం చేస్తూ బయటకు వచ్చిన పుజాహెగ్డే ప్రేక్షకులతో కలిసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

★ **నిలిచిన ట్రాఫిక్:** మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో చరవాణి కేంద్రాన్ని ప్రారంభిస్తారని నిర్వాహకులు చెప్పడంతో కేంద్రం వద్ద అభిమానులు ఆమెను చూసేందుకు బారులు తీరారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అయితే సాయంత్రం మూడున్నర గంటలకు పూజా హెగ్డే రావడంతో అప్పటి వరకు ఆ రోడ్డులో ట్రాఫిక్‌ను పోలీసులు నిలుపుదల చేశారు. దీంతో రెండు గంటల పాటు ప్రేక్షకులు అక్కడే నిలిచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఐలు రెహ్మాన్, రాజిరెడ్డి, అంజలి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదే సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వాహకులు స్టేషన్‌రోడ్డులో ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంతో నగరపాలక ప్రణాళిక విభాగం సిబ్బంది వాటిని తొలగించారు.



జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి **జవాబు: 3**

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?

భారత జాతీయోద్యమం



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.



★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence
I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- **పి.వి.రమణకుమార్,** చిలకలూరిపేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- **వాడపల్లి, నవచరణ్ రాయుడు,** గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యదరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- **సీప పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాలి స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కీస్, ఉ.8.00: వంటచేయతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

స్టార్ మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

STAR MOVIES: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

StarGOLD: ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

ఘనంగా సీతారామ కల్యాణోత్సవం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు



పూజల్లో పాల్గొన్న భక్తులు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వారానికి ఒకసారి జరిగే బంగారు తులసి అర్చన కనుల పండువగా సాగింది. బంగారు తులసీ దళాలను రాములవారి పాదాల వద్ద ఉంచి అర్చన చేయడంతో భక్తులు పులకించి కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన కోవెలలో మూలమూర్తులకు అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం పలికి ఆరాధన జరిపి నామార్చనలు చేశారు. వైదిక పెద్దలు చేసిన ప్రవచనాలు మంత్రముగ్ధులను చేశాయి. భద్రుడి తపస్సుకు మెచ్చి కొలువైన కోదండ రాముడ్ని దర్శించుకుంటే సర్వ శుభాలు కలుగుతాయని సుభాషించారు. వైష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేన పూజ చేసి పుణ్యాహ వాచనం నిర్వహించి కంకణ ధారణ చేశారు. కన్యాదానం నిర్వహించి ప్రవరను పఠించి వధూవరుల గోత్రనామాలను చదివారు. సీతమ్మకు యోక్త్రాన్ని ధరింపచేసి రాముడికి యజ్ఞోపవీత ధారణ చేశారు. మాంగళ్య ధారణ తన్మయత్వంలో నింపగా ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు నేతృత్వంలో జరిగిన తలంబ్రాల వేడుక ఆధ్యాత్మికతను చాటింది. దర్బారు సేవలో మంత్రోచ్ఛారణలు ఒకవైపున హరిదాసుల కీర్తనలు మరోవైపున వినిపించడంతో ఈ సంబరం అంబరాన్ని అంటింది. నేడు రాములవారు ముత్తంగి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు. మాసోత్సవాల ప్రచారంలో ఆలయ యంత్రాంగం అలసత్వం వీడాలని భక్తులు కోరారు.

జమలాపురంలో శ్రీవారికి సర్వాంగాభిషేకం



ఆలయంలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస చివరి శనివారం పర్వదినాన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారికి ఆలయ అర్చకులు సర్వాంగాభిషేకం నిర్వహించారు. అలివేలు మంగా అమ్మవారు, పద్మావతి అమ్మవారు, ఆంజనేయస్వామి, వినాయకుడు, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు శ్రీవేంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం, శ్రీవేంకటేశ్వర భక్తబృందం ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏవీ రమణమూర్తి, ధర్మకర్తలు ఉప్పల శివరామ్‌ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు ఆభరణం బహూకరణ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని పద్మావతి అమ్మవారికి సూర్యాపేటకు చెందిన కె.సత్యంబాబు, కె.వెంకటరెడ్డి 22.600 గ్రాముల బంగారు ఆభరణం(మామిడి పిందెల హారం)ను ఈఓ ఏవీ రమణమూర్తి, ధర్మకర్త ఉప్పల శివరామ్‌ప్రసాద్‌లకు అందించారు. దాతలను ఈఓ, ధర్మకర్త, అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త నాగిరెడ్డి వెంకయ్య, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవివాహితులకు సువర్ణావకాశం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారి అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించటం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, యువతీ/యువకుల ఐ.డీ ప్రూఫ్(ఆధార్ లేదా డ్రైవింగ్‌లైసెన్స్ లేదా ఓటరు కార్డు) తీసుకురాగలరు. తమ సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈనెల 20వతేదీన ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు ఈదిగువ చిరునామాలో సంప్రదించగలరు. డోర్ నెం:9-3-71, 3వఅంతస్తు, ఇ.ఆర్.ఆర్.కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, ఖమ్మం. ఫోన్:8008550131. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు

రైతేరాజు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలిగితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.



న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ

★ ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ రాజీవ్‌గాంధీ సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీలు, స్వచ్ఛంద సంస్థల వారితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలకు గణేశ్ విగ్రహాల ఏర్పాటు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన అనుమతుల కోసం పోలీసు, విద్యుత్ శాఖాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భద్రాచలం వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని ఇక్కడికి ఇతర జిల్లాల నుంచి కూడా విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులు, నిమజ్జన కమిటీ సభ్యులు పోలీసులు సూచించిన ప్రదేశంలోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. భద్రాచలం కరకట్టపై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం తాగు నీటి సదుపాయం, గోదావరిలోకి వెళ్లకుండా రక్షణ చర్యలు, బారికేడ్లు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక క్రేన్‌లను ఏర్పాటు చేసి నిమజ్జనం సక్రమంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బందులు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. గతేడాది 549 విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేశారని ఈసారి ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. నిమజ్జనానికి ముందు రోజు నుంచే కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం వెళ్లే మార్గంలో మద్యం విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలని ఆబ్కారీ శాఖ అధికారులకు సూచించారు. బెల్టు షాపులు, ఇతర ప్రాంతాలలో ఎవరైనా మద్యం విక్రయించినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు, కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోటీలు పడి ఒకరిని మించి ఒకరు ఎత్తైన విగ్రహాలు ఏర్పాటు చేయకుండా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించేందుకు నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.రాంకిషన్, ఎస్పీ అంబర్ కిశోర్‌ఝా, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు, గుమలాపురం సత్యనారాయణ, పోలీసు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాల్గొన్న పోలీసు, వివిధ శాఖల అధికారులు

ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దు: జేసీ

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.రాంకిషన్ సూచించారు. శనివారం తన కార్యాలయంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు పౌర సరఫరా, మర్కెటింగ్, వ్యవసాయ, జీసీసీ, సహకార శాఖ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం, మద్దతు ధర కల్పించేందుకు అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఆ డబ్బును జమ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల గురించి పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి వివరించాలన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై సెప్టెంబరు మొదటి వారంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అధికారులు తమ పరిధిలో ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందో సమగ్ర నివేదికలను తనకు అందజేయాలన్నారు. కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు వచ్చి ధాన్యం పాడు కాకుండా ఉండాలంటే టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్‌వో అమృతరెడ్డి, మార్కెటింగ్ ఏడీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న పోలీసు, వివిధ శాఖల అధికారులు

జిల్లా కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

కలెక్టర్‌కు జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ వినతి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ప్రభుత్వ స్థలంతో పాటు, ముద్ర రుణాలు మంజూరు చేయాలని అసోసియేషన్ సభ్యులు శనివారం కలెక్టర్ రాజీవ్‌గాంధీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా ప్రజలకు శుభకార్యాలతో పాటు వివిధ సందర్భాల్లో ఫొటోలు, వీడియోల ద్వారా విశేష సేవలందిస్తున్నామని, తమ సమస్యలు చర్చించుకునేందుకు ఓ కార్యాలయం ఏర్పాటు చేసుకునేందుకు సహకారం అందించాలని కోరారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే.షరీఫ్, జిల్లా అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ, కార్యదర్శి వెంకటపతిరాజు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు చావా పాపారావు, కార్యదర్శి గడ్డం ప్రభాకర్, గ్రామీణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు